జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 26 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 230 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : కాలయోగము , ఫలితము: అవమానములు, పనికిరాని వాళ్ళ పరిచయాలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఫోటో డేటా సేకరణ

**అమెరికా వీసాదారులకు ట్రంప్ మరో రూల్ అడుగు పెట్టినా.. బయటకు వెళ్లినా ఇక ఫోటో డేటా సేకరణ**

వాషింగ్టన్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): వలసల నియంత్రణ దిశగా ట్రంప్ యంత్రాంగం మరో నిర్ణయం తీసుకుంది. అమెరికాయేతర

మిగతా1 2లో..

## వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం

**పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తేనే జీతాల చెల్లింపు**

హైదరాబాద్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

## కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

- ప్రమాదానికి ముందే బైకర్ పడిపోయినట్లు గుర్తింపు
- బైకును తీసే లోపే లాక్కెళ్లిన బస్సు.. అంతలోనే ప్రమాదం
- వివరాలు వెల్లడించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్
- వైరల్‌గా మారిన బైకర్ సీసీ టీవీ పుటేజ్



కర్నూలు,అక్టోబరు25 (ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక

మిగతా 12లో..

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

## మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు

## 27న యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు

## ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం

మిగతా 2లో..



# 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

## గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లకు నియామక పత్రాల అందచేత

## వెల్లడించిన మంత్రి సీతక్క




హైదరాబాద్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): త్వరలో 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకాన్ని చేపట్టబోతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమాన్ని తమ ప్రభుత్వం ప్రాధాన్యతగా ఎంచుకుందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఎన్నో సవాళ్లు ఉన్నా ఆకాశాన్ని చీల్చుకొని అంతరిక్షం వరకు మహిళలు చేరుకుంటున్నారని ఉద్ఘాటించారు. ఐసీడీఎస్ సేవలకు భారతదేశంలో దివంగత మాజీ ప్రధానమంత్రి

మిగతా 12లో..

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

- పలుచోట్ల దంచికొట్టిన వర్షం
- రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- బంగాళాఖాతంలో వాయుగుండం..
- భారీనుంచి అతిభారీ వర్షాలకు అవకాశం
- ప్రాంతాలకు కూడా వర్ష ప్రభావం
- తీవ్ర తుపాన్‌గా మారే ప్రమాదం



హైదరాబాద్,అక్టోబరు25 (ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం కాస్త ఎండగా ఉన్నా, అంతలోనే ఆకాశం మేఘావృతం కావడంతో ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. బోరబండ, రెహమాత్ నగర్,

మిగతా 2లో..

# ఇంటర్ విద్యావిధానంలో మార్పులు



## వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్

## ఫిబ్రవరి 18నుంచి ఇంటర్ పరీక్షలు

హైదరాబాద్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ

మిగతా 12లో..

## హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం

**దీనిపై ఇక నిత్యం పోరాడుతూనే ఉంటాం**

**అవినీతిలో మునిగితేలులుతున్న మంత్రులు**

**మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు**




హైదరాబాద్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ రాజ్యంలో రోజుకో అవినీతి, పూటకో కుంభకోణం బయటపడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఓ పని టెండర్‌కు సంబంధించి మంత్రుల మధ్య వివాదం తలెత్తితే సీఎం ఇద్దరినీ కూర్చో బెట్టి వాటాలు పంచారని ధ్వజమెత్తారు. డెక్కన్ సిమెంట్స్ కంపెనీ వారిని గన్ పెట్టి బెదిరించారని, ఇందులో సీఎం

మిగతా 12లో..

# అమరులకు, ఉద్యమకారులకు తీరని అన్యాయం

- గత పదేళ్లలో వారికి సరిగా ఉద్యోగాలు ఇవ్వలేదు
- వారిని ఆదుకోవడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం
- అంతర్గతంగా నేను కొట్లాడినా న్యాయం జరగలేదు
- జాగృతి జనంబాట ప్రారంభంలో కవిత భావోద్వేగం
- నా ఓటమికి కుట్ర ఉందో లేదో చెప్పాలి
- కుట్రలు చేసే నన్ను బయటకు గెంటేసారు
- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం
- అమరుల కుటుంబాలకు సరైన గౌరవం దక్కలేదు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- నిజామాబాద్‌లో ప్రారంభమైన జాగృతి జనంబాట

హైదరాబాద్, అక్టోబర్25(ప్రజాజ్యోతి): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అమరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యమకారుల

మిగతా 2లో..



## ాదర్‌ఘాట్‌లో స్నాచింగ్

**డిసిపిపై దాడికి దిగిన స్నాచర్**

**కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు**

**ఘటనా స్థలిని పరిశీలించిన సిపి సజ్జన్నార్**

హైదరాబాద్,అక్టోబరు25 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగరంలో తాజాగా కాల్పుల కలకలం చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న

మిగతా 12లో..

## సాయుధ పోరాటం విరమణ పార్టీ నిర్ణయం

**పార్టీకి నష్టం జరగొద్దనే చర్చించాకే లొంగుబాటు లొంగిన మావోయిస్ట్ ఆశన్న వీడియో విడుదల**

హైదరాబాద్,అక్టోబర్25 (ప్రజాజ్యోతి): కేంద్ర బలగాల నిర్బంధం మధ్య మావోయిస్టు పార్టీకి నష్టం జరగొద్దనే ఉద్దేశంతోనే సాయుధ పోరాటాన్ని విరమించాలని కేంద్ర కమిటీలో సమష్టి నిర్ణయం తీసుకున్నామని మాజీ

మిగతా 12లో..



# నిరుద్యోగ జాబ్ మేళా సక్సెస్..

- జాబ్ మేళాకు భారీ స్పందన
- తెలంగాణలోనే అతి పెద్ద జాబ్ మేళా
- 275 కంపెనీలు, 40 వేల మందికి ఇంటర్వ్యూలు
- జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్
- అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఉత్తమ్
- యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయం
- గ్రామీణ నిరుద్యోగ యువతకు పెద్దపీట
- వేల మంది నిరుద్యోగులకు గొప్ప అవకాశం
- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్
- ఆఫర్ లెటర్లు అందజేసిన మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

హుజూర్ నగర్ జాబ్ మేళా భారతదేశం లోనే అరుదైన కార్యక్రమం అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సుమారు 275 కంపెనీలు హుజూర్నగర్ కు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరుపొందిన కంపెనీలు ఈ జాబ్ మేళాకు హాజరయ్యాయని తెలిపారు.

క్లుప్తంగా నల్లగొండ ఎడిషన్ లో..

# సంపాదకీయం

## బీహార్‌లో వేడెక్కుతున్న రాజకీయం !

బీహార్ శాసనసభ ఎన్నికల వేళ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రచారం వేడెక్కింది. ఆర్‌జెడి పరిపాలన నాటి అవినీతి గురించి వందేళ్లయినా చర్చించుకుంటారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ ఘాటుగానే స్పందించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో బీహార్‌కు ఒరిగిందేమిటని నిలదీశారు. ఇకపోతే ఇక్కడ ఎన్నికలను ఎదుర్కొంటున్న ఇండియా బ్లాక్ మహా ఠట్‌బంధన్ తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్‌ను ఏకాభిప్రాయంతో ప్రకటించి అధికార జెడియు నేతృత్వంలోని ఎన్‌డిఎకి తిరుగులేని సవాల్ విసిరింది. అయితే కూటమి నేతల మధ్య ఏకాభిప్రాయం మాత్రం కుదరలేదు. అందుకే పలుచోట్ల పరస్పర పోటీకి దిగారు. దీనికితోడు ప్రచార పోస్టర్లలో రాహుల్ బొమ్మ లేకుండా ఆర్‌జెడి ముందుకు వెళుతోంది. ఇవే అంశాలను ఎన్‌డిఎ ఎత్తిచూపు తోంది. వారిమధ్యన పొత్తులే సరిగా లేవని, అది మహాగట్‌బంధన్ ఎలా అవుతుందని ప్రశ్నిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ పార్టీ ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నది కూడా ముఖ్యం. పికె కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఈ రెండు కూటములను నిలవరించి ముందుకు రావడం కష్టమే. అలాగని హంగ్ ఏర్పడుతుందని ఎక్కడా చెప్పడం లేదు. బీహార్‌లో గత దశాబ్దంన్నర పాలనా కాలంలో నితీష్ వేసిన వేషాలు అన్నీ ఇన్నీ కావు. పదవే లక్ష్యంగా కూటములు ఫిరాయించిన చరిత్ర ఆయన స్వంతం. ఆయన విధానాన్ని బిజెపి అందివచ్చిన ప్రతిసారీ వల వేసి ఉపయోగించుకుంది. 2020 అక్టోబర్-నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత బిజెపి పంచన చేరి నితీష్ సిఎం అయ్యారు. ఆ పార్టీ తనను ఇబ్బంది పెడుతోందని పదవికి రాజీనామా చేసి మహా ఘట్‌బంధన్ వైపు వచ్చి తిరిగి సిఎం అయ్యారు. రెండేళ్లన్నా గడవక ముందే, సరిగ్గా సార్వత్రిక ఎన్నికల ముంగిట 2024 జనవరిలో ఎన్‌డిఎ తీర్థం పుచ్చుకొని పదవి కాపాడుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి కావాల్సిన సీట్లు తగ్గగా తన సీట్లతో భుజం కాసి కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నితీష్ పార్టీకి బిజెపి కంటే తక్కువ సీట్లొచ్చినా ఆయన్నే సిఎం కుర్చీలో కూర్చోబెట్టామంటున్న బిజెపి ప్రస్తుత ఎన్నికల్లో తన గొంతును సవరిస్తోంది. మొత్తం 243 సీట్లలో బిజెపి, జెడియు చెరో 101 పోటీ చేసి, తతిమ్మా స్థానాలను తమ భాగస్వామ్య పార్టీలకు కేటాయించాయి. కూటమి విస్తృత ప్రయోజనాల కోసం తాము గతంలో పోటీ చేసిన సీట్ల కంటే ఇరువురం దిగొచ్చి తగ్గించుకున్నామని బిజెపి చెబుతున్నదాంట్లో నిజం కనిపించదు. రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీ జెడియును మింగేసి ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమిస్తోందని కొన్నేళ్ల బీహార్ రాజకీయ పరిణామాలను బట్టి తెలుస్తుంది. నితీశ్‌ను నమ్మినట్ఉ కనిపిస్తున్నా..ఎప్పుడైనా మింగేందుకు సిద్ధంగా ఉంది. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధిస్తే నితీశ్‌ను పక్కన పెట్టడం ఖాయమని తెలుస్తోంది. బిజెపి రాజీకయంగా వేసే ఎత్తుగడలు పలు రాష్ట్రాల్లో ఇప్పటికే రుజువైంది. అందుకు తార్కాణం మహారాష్ట్రనే. సిఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ఎన్‌డిఎ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నప్పటికీ బిజెపికి ఎక్కువ సీట్లు రావడంతో సిఎం పదవిని బిజెపి తీసుకొని కూటమి పొత్తు ధర్మానికి నీళ్లొదిలింది. అటువంటిదే బీహార్‌లో నితీష్ విషయంలో బిజెపి చేయదని గ్యారంటీ లేదు. ఇకపోతే ఎన్నికలకు ముందుగానే తమ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా వికాశ్ శీల్ ఇన్సాన్ పార్టీ అధ్యక్షుడైన ముఖేష్ సహని పేరును సైతం ప్రకటించి ఎన్నికల సమరానికి సై అంది. అయితే ఆర్‌జెడి గత పాపాలు వెన్నాడుతున్నాయి. లాలూ హయాంలో జరిగిన కుంభకోణాలు ఎన్నో ఉన్నాయి. తమ భాగస్వామ్య పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో ఎలాంటి ఇబ్బందులూ లేవని డాంబికాలు పలుకుతున్న ఎన్‌డిఎ తమ సిఎం అభ్యర్థి ఎవరో ఎన్నికల అనంతరమే ప్రకటిస్తామని బిజెపి, అమిత్‌షా దాటవేస్తూ వచ్చారు. జెడియు చీఫ్, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్‌డిఎ ఎన్నికలకు వెళుతోందని అంటూనే, ఈ సారి నితీష్ సిఎం అవుతారన్న గ్యారంటీ లేదని చెప్పకనే చెప్పారు. దీన్నిబట్టి నితీష్ మెడపై బిజెపి కత్తి వేలాడతీసిందని అర్థమవుతుంది. బీహార్‌లో గెలిచేందుకు బిజెపి తొక్కని అడ్డదార్లు లేవు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి ప్రత్యేక ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్)ను ప్రయోగించింది. ఇ.సి కి ఎంతమాత్రం సంబంధం లేని పౌరసత్వ నిర్ధారణ అంశాన్ని చేర్చేలా పావులు కదిపింది. దీనిపై ప్రతిపక్షాలు సుప్రీం కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చింది. ఏకంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. దీనిపై విచారణకు సుప్రీం కోర్టు ఆదేశించినా ఇంకా పూర్తి స్థాయిలో విచారణ లేదు. ఓట్ల చోరీపై మహా గట్‌బంధన్ పెద్ద ఆందోళనే చేసింది. మహా గట్‌బంధన్‌కు సంబంధించి 11 సీట్లలో స్నేహ పూర్వక పోటీలు కొనసాగుతున్నాయి. నితీష్ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందని ఇప్పటికే ముందస్తు సర్వేలు చెప్తున్నాయి. బీహార్‌లో బిజెపి, దాని మిత్రులను ఓడిస్తేనే కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు కొంత మేరకైనా బ్రేకులు పడతాయని విపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. ఆ లక్ష్య సాధన కోసం తమలోని చిన్న చిన్న ఇబ్బందులను పరిష్కరించుకొని మహా గట్‌బంధన్ పని చేయాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఈసారి బీహార్‌లో ఎవరికీ అనుకూలంగా పరిస్థితి లేదు. అలాగే ఎవరిని ప్రజలు వ్యతిరేకిస్తున్నారో కూడా చెప్పలేక పోతున్నారు. ఈ దలు రేపటి ఎన్నికల్లో ప్రజలు ఎవరివైపు అన్నది వేచిచూడాలి.

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరపు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరపు న్యాయవాది వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా పక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా పక్రియ ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించ నున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి లైసెన్సులు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా పక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగిరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.

## ఫొటో డేటా సేకరణ

మొదటిపేజీ తరువాయి..

పౌరులు దేశం వీడే లేక దేశంలోకి అడుగుపెట్టే సమయంలో అధికారులు వారి ఫొటోలు తీయనున్నారు. గ్రీన్‌కార్డుదారులతో పాటు వలసదారులందరికీ ఈ కొత్త నిబంధన వర్తించనుంది. ఫెడరల్ రిజిస్టర్‌లో తాజాగా ఈ నిబంధనలను ప్రచురించారు. వాటి ఆధారంగా ఏ మార్గంలో అయినా దేశాన్ని వీడే, దేశంలోకి అడుగుపెట్టే వారి ఫొటోలు, డేటా సేకరణను యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ (అఃఖ) పెంచనుంది. ఫేక్ ట్రావెల్ పేపర్లను గుర్తించేందుకు, జాతీయ భద్రతను బలోపేతం చేసేందుకు డిసెంబర్ 26 నుంచి ఈ నిబంధనలను అమలు చేయనుంది. వివిధ మార్గాల్లో ఇమ్మిగ్రేషన్ చట్టాల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించేవారిని, వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉంటున్నవారిని గుర్తించేందుకు వీలవుతుందని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక, 2021లోనే ఈ కొత్త నియంత్రణలు ప్రతిపాదించగా.. ఇప్పుడు పూర్తిస్థాయిలో సాంకేతికత ఉపయోగించి అక్రమవలసదారులకు చెక్ పెట్టనున్నారు. కాగా.. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అంటూ జాతీయవాదాన్ని బలంగా వినిపిస్తోన్న ట్రంప్. హెచ్-1బీ వీసాలకు సంబంధించి నిబంధనలు విధించారు. వాటి వార్షిక రుసుమును ఒకేసారి లక్ష డాలర్లకు పెంచేసి సంచలనం సృష్టించారు. అనంతరం పలు సవరణలు చేశారు. ఈ వీసా వ్యవస్థను సరిదిద్దడానికి, అమెరికన్లకు ప్రాధాన్యం ఇవ్వడానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్ల ఫీజు నిర్ణయం తీసుకున్నారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం



మొదటిపేజీ తరువాయి..

యూసఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాలలో వర్షం కురిసింది. అలాగే, కోఠి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్ పరిసర ప్రాంతాలలో మోస్తారు వర్షపాతం నమోదైంది. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇక పలు ప్రాంతాలలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. అల్ప పీడనం కారణంగా నగరంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గంటకు 7 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతోందని తెలిపారు. ప్రస్తుతానికి పోర్ట్‌బ్లెయిర్‌కి 440 కిలోమీటర్లు.. విశాఖపట్నానికి 970 కిలోమీటర్లు.. చెన్నైకి 970 కిలోమీటర్లు, కాకినాడకి 990 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కి 1040 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయిందని వివరించారు. ఇది పశ్చిమ - వాయువ్య దిశగా కదులుతూ, ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా.. సోమవారం ఉదయానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఉత్తర - వాయువ్య దిశగా కదులుతూ మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మచిలీపట్నం - కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని వివరించారు. తీరం దాటే సమయంలో గరిష్టంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి తుపాను ముప్పు పొంచి ఉంది. దూసుకొస్తున్న 'మొంథా' తుపానుగా నామకరణం చేశారు. . రాష్ట్రంలో తీరం దాటే అవకాశం ఉంది. దీంతో ఏపీకి వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది.

26, 27, 28, 29 తేదీల్లో తుపాను చాలా ప్రభావం చూపిస్తుందని వాతావరణ కేంద్రం పేర్కొంది.

ఈ నెల 28న సాయంత్రం కాకినాడ సమీపంలో తీవ్రమైన తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. విశాఖపట్నం-తిరుపతి వరకూ దీని ప్రభావం ఉండనుంది. హైదరాబాద్ సహా తెలంగాణ లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏపీలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న విద్యా సంస్థలకు 28, 29 తేదీల్లో సెలవు ప్రకటించాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. దూర ప్రాంతాలకు వెళ్లే వారు ప్రయాణాలు మానుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవనుండటంతో మచిలీపట్నం, దివిసీమ, విజయవాడ, గుంటూరు, ఏలూరు, గోదావరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ అర్ధరాత్రి వరకు అందరూ ఆధార్ లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేదంటే వేతనాలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించేది లేదని ఆర్థికశాఖ హెచ్చరించింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించడం లేదు. ఈ క్రమంలో మరోమారు ఆర్థిక శాఖ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

# అమరులకు, ఉద్యమకారులకు తీరని అన్యాయం



మొదటిపేజీ తరువాయి..

కోసం పోరాడలేకపోయామని, అమరవీరుల కుటుంబాలకు అనుకున్నంత న్యాయం చేయలేకపోయామని భావోద్వేగానికి లోనయ్యారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేవరకు పోరాడనందుకు బహిరంగ క్షమాపణ చెప్పారు. కాగా, కవిత శనివారం నుంచి 'జాగృతి జనం బాట' కార్యక్రమం నిర్వహించనున్నారు. వరుసగా 4 నెలలపాటు ప్రజలతో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. నిజామాబాద్ నుంచి జనంబాట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రజలు కోరుకుంటే కొత్త పార్టీని పెట్టేందుకు కూడా సిద్ధమని కవిత ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కవిత శనివారం 'జాగృతి జనం బాట' పేరుతో రాష్ట్రవ్యాప్త పర్యటనను ప్రారంభించారు. ఈ యాత్రకు ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి, అనంతరం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేకపోయామని అంగీకరిస్తూ, వారికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది ప్రాణ త్యాగం చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక వారి కుటుంబాలకు అనుకున్నంత మేర న్యాయం చేయలేకపోయామని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 500 మంది అమరవీరుల కుటుంబాలకు మాత్రమే ఉద్యోగాలు ఇవ్వగలిగాం. ఉద్యమకారులకు కొన్నిచోట్ల రాజకీయంగా నామమాత్రపు పదవులు దక్కాయి కానీ, వారికి జరగాల్సినంత న్యాయం జరగలేదు. ఎంపిగా ఉన్నప్పుడు పార్టీ అంతర్గత వేదికలపై ఈ విషయం ప్రస్తావించినా, వారి కోసం గట్టిగా కొట్లాడలేకపోయాను. అందుకే ఇప్పుడు బహిరంగంగా క్షమాపణ చెబుతున్నానని కవిత అన్నారు. అమరవీరుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోతే రాబోయే ప్రభుత్వంతోనైనా ఇప్పించి తీరుతామని ఆమె హామీ ఇచ్చారు. 'సామాజిక తెలంగాణ' సాధనే లక్ష్యంగా తాను 33 జిల్లాలు, 119 నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నానని? సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కే వరకు తన పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు. 'తెలంగాణ తల్లి విగ్రహం చేతిలోంచి బతుకమ్మను తీసేశారు. తిరిగి తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మను పెట్టే వరకు పోరాడదాం' అని పిలుపునిచ్చారు. పాత మనస్పర్థలను పక్కనపెట్టి జాగృతి మాజీ సభ్యులందరూ తిరిగి కలిసి రావాలని, సామాజిక తెలంగాణ కోసం ఐక్యంగా పోరాడాలని కవిత పిలుపునిచ్చారు. గత 20 ఏళ్లుగా కేసీఆర్, భారత రాష్ట్రసమితి పార్టీ కోసం పని చేశానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అయితే తనను కుట్రలతో బయటకు పంపారని అన్నారు. నిజామాబాద్‌లో తాను ఓటమి పాలవ్వడం వెనుక కుట్ర ఉందో లేదో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు ఆలోచించాలన్నారు. ఇంటి గుట్టు బయటపెట్టి.. కుట్ర చేసి నన్ను బయటకి పంపించారు. ఇప్పుడు నా దారి నేను వెతుక్కుంటున్నా. ఈ జిల్లా బిడ్డగా, కోడలిగా మీ ఆశీర్వాదం కోసం వచ్చా. 27 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చా. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే సహనంతో ఎదురు చూశానని అన్నారు. నేను భారత రాష్ట్రసమితి పార్టీకి వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. కానీ, కుట్ర చేసి నన్ను బయటకు పంపించారు. ఏం కుట్ర జరిగిందో పిల్లల్ని అడిగినా చెబుతారు. ఎన్ని అవమానాలు జరిగినా భరించాను. ఈ సమయంలో ఆశీర్వాదం కావాలని మీ ముందుకొచ్చానని అన్నారు. తొలి అడుగు మన గడ్డ మీద నుంచే వేయాలని వచ్చాను. గత 10 ఏళ్లలో మనం కొంత సాధించుకున్నాం. కానీ, అమర వీరుల కుటుంబాలకు దక్కాల్సిన గౌరవం, న్యాయం దక్కలేదు. వాటికోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. జనం బాటలో మేధావులు, విద్యార్థులు సహా అన్ని వర్గాలతో మాట్లాడతాను. అందర్నీ భాగస్వాములను చేస్తాను. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని నేను కోరుతున్నానని కవిత అన్నారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపైనా నిలదీశారు.

రైతన్నలకి ఎకరాకి 50 వేలు నష్టపరిహారం, ఆడబిడ్డలకు తులం బంగారం, పింఛన్ల పెంపు ఎప్పుడిస్తారంటూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు నీట మునిగాయని కవిత ఆరోపించారు.

తెలంగాణలోని 9 గ్రామాల్లో ఐదు వేల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందన్న కవిత, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి నీటిని విడుదల చేసి ఉంటే, రైతులకు నష్టం జరిగేది కాదన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ ప్రచారం

### సొంత పత్రిక, ఛానల్‌లో విచ్చలవిడి ప్రసారాలు
### ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

హైదరాబాద్,అక్టోబర్25(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయం మరింత రసవత్తరంగా మారుతోంది. నామినేషన్ల పక్రియ ముగియగా.. ఇప్పుడు ప్రచార పర్వం ఊపందు కుంది. నియోజకవర్గ పరిధిలో అధికార బీఆర్ఎస్.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. అయితే, బీఆర్ఎస్ ప్రచారం పర్వంపై కాంగ్రెస్ ఈసీని ఆశ్రయించింది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ ఈసీకి ఫిర్యాదు ఇచ్చారు. ఈ విషయంలోనే టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వీ. కర్ణన్‌ను కలిశారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నిబంధనలకు విరుద్ధగా బీఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రిక, మీడియాలో విచ్చలవిడిగా ప్రసారాలు చేస్తోందని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సామా రామ్మోహన్ రెడ్డి.. నిబంధనలకు విరుద్ధంగా బిఆర్ఎస్ పార్టీ తమ స్వంత పత్రికల్లో విచ్చల విడిగా ప్రచురిస్తున్న తప్పుడు వార్తలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ నియమావళి ఉల్లంఘున కింద పరిగణిస్తూ ఇవన్నీ కూడా బీఆర్ఎస్ అభ్యర్థి ఖర్చుల కింద పరిగణించాలని ఫిర్యాదు చేశామన్నారు. మరే ఇతర పార్టీలకు సంభందించిన వార్తా కథనాలను బిఆర్ఎస్ పార్టీ అనుబంధ ప్రసార సాధనాల్లో ప్రచురించటం లేదన్నారు. కనీసం మీడియా విలువలను ఏమాత్రం పాటించకుండా నిస్సిగ్గుగా ఆ పత్రికలు వ్యవహరించటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు సామ. తమ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని ఉల్లంఘనలకు పాలుపడుతున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పట్ల తగు చర్య తీసుకోవాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరామన్నారు.



# విద్యార్థినిపై లైంగిక వేధింపులు

**నిర్మల్, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని బాసర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిని లైంగిక వేది%ళి%పులకు గురిచేస్తున్న ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని మరియు ఉపాధ్యాయ విధుల నుండి తొలగించాలని ఏడ్ బిడ్ గ్రామ జేఏసీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఓసి జేఏసీ కుల సంఘాల నాయ కులు ప్రభుత్వాన్ని పోలీస్ అధికారులను కోరుతున్నారు. కూతురు స్థానంలో ఉన్నటువంటి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్న ఉపాధ్యాయుడినీ కఠినంగా శిక్షించాలని కఠినాగార యావజీవ శిక్ష విధించాలని జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. సమాజంలో మానవ విలువలను మట్టికలుస్తున్న వేళలో నవ సమాజం సిగ్గుతో ముఖాన్ని చాటు వేస్తున్న పూజ గురువు స్థానంలో ఉన్నటువంటి ఉపాధ్యాయుడు ముక్కు పచ్చలారని కూతురు స్థానంలో ఉన్నటువంటి విద్యార్థినిపై లైంగిక వేధింపులు నవ సమాజం తలదించుకునేలా కనిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ బాసర సరస్వతి కొలువుదీరిన చదువుల తల్లి ఉన్నటువంటి గ్రామంలో ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ స్కూల్లో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థినిపై లైంగిక వేధింపులు ఘటన ల్లోనికి వచ్చినది.

ఇలాంటి ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కుల సంఘాల నాయకులు కోరుతున్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీస్ శాఖ ఉపాధ్యాయుడు పై కఠినగారా శిక్ష యావాజీవ శిక్ష లేదా ఉద్యోగం నుంచి తొలగిం చడం చేయవలసిందిగా పోలీస్ శాఖను ప్రభుత్వాన్ని విద్యార్థిని తల్లిదండ్రులు యాదవ కుల సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని పోలీస్ శాఖను కోరుతున్నారు. ఆడపిల్లలను పాఠశాలకు పంపియాలంటే ఇప్పుడు ఏం జరుగుతుందో ఏ ఉపాధ్యాయుడు మా పిల్లని ఏం చేస్తాడు అనే భయం పిల్లల తల్లిదండ్రుల మనస్సులో నెలకొంది. ఏది ఏమైనప్పటికీ ఇలాంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుని పదవి నుండి తొలగించవలసిందిగా కఠినంగా శిక్ష విధించవలసిందిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు కోరుతున్నారు. నేటి సమాజంలో ఆడపిల్లలకు, ఆడవారికి రక్షణ లేకుండా పోతుందని భయం సమాజంలో నెలకొంది. ఇలాంటి వారిని పవిత్రమైనటువంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలాంటి పనులు చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు సిగ్గుచేటు ఉపాధ్యాయ సంఘాలలో ఉన్నటువంటి వివిధ సంఘాల నాయకులు దీని తీవ్రంగా ఖండించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్యలు ఉన్నాయి ఆ సమస్యల మీద పోరాడమే కాకుండా మీలో ఉన్నటువంటి నీచ నికృష్ట పాడు పనులకు పాటుపడుతున్నటువంటి ఉపాధ్యాయుని అన్ని కుల సంఘాల నాయకులు అన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు ఖండించాలని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంఘం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ముధోల్ తాలూకా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ధోని శీను కార్యదర్శి మరియు భైంసా యాదవ సంఘం అధ్యక్షులు నాగేష్ యాదవ్ మాల మహానాడు భైంసా అధ్యక్షులు గారు భీమ్రావు డోంగ్రే టిఆర్ఎస్ ఏడ్ బిడ్ గ్రామ అధ్యక్షులు గంగాధర్ తాజా మాజీ ఉపసర్పంచ్ ఉదయ్ కుమార్ బీసీ జేఏసీ ముధోల్ నాయకులు ఎస్సీ నాయకులు నగేష్, రాము బీసీ ఎస్సీ సంఘాల నాయకులు పోలీసు అధికారులను ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో జిల్లా ఎస్పీ సమీక్షా

**– న్యాయనిర్వహణలో పారదర్శకత, – ప్రతీ పోలీసు అధికారుని బాధ్యత – జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల**

**నిర్మల్, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు ఎస్పీ డా.జి.జానకి షర్మిల జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో సమావేశమయ్యారు. కేసుల దర్యాప్తు పూర్తయ్యాక కోర్టు విచారణ దశలో పోలీసుల పాత్ర ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు పనితీరు సమీక్షించి, గత నెలలోని పెండింగ్ కేసుల స్థితిగతులు, సాక్ష్యాధారాల సమర్పణ, హాజరు శాతం వంటి అంశాలను విశ్లేషించారు. ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో కోర్టు డ్యూటీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. కోర్టు హాజరు సమయానికి, పూర్తిస్థాయిలో, న్యాయపరమైన ప్రామాణికతతో ఉండేలా ప్రతి ఆఫీసర్ జాగ్రత్త వహించాలని సూచించారు. కేసుల రికార్డులు, సాక్ష్యాధారాల సమర్పణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని, న్యాయనిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం ప్రతీ పోలీసు అధికారుడి బాధ్యత అని పేర్కొన్నారు. సాక్షులు, దర్యాప్తు అధికారులు కోర్టులో సమయానికి హాజరు కావడం వల్ల కేసులు త్వరగా పరిష్కారం









పొందుతాయని, బాధితులకు న్యాయం చేకూరుతుందని ఆమె గుర్తుచేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లు తమ పనితీరును మరింత మెరుగుపరచాలని, కోర్టు నుండి వచ్చే సమన్లు, వారెంట్లు తదితర అంశాలపై తక్షణ స్పందన అవసరమని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# కోతుల నివారణ ఉద్యమ సమావేశం

**– వివిధ సలహాలు ఇచ్చిన పుర ప్రముఖులు**
**– బందర్ హటావో ఖానాపూర్ కో బచావో నినాదంతో ఉధృతం కానున్న ఉద్యమం**
**– మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం**









**ఖానాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) :** తీవ్రమైన కోతుల బెడదను తట్టుకోలేక పట్టణ ప్రజలంతా ఏకమై బందర్ హటావో ఖానాపూర్ బచావో అంటూ ప్రత్యేక సమావేశం శనివారం స్థానిక జంగల్ హనుమాన్ సాయిబాబా ప్రాంగణంలో నిర్వహించారు. కోతుల నివారణ ఉద్యమ సమావేశానికి హాజరైన పుర ప్రముఖులు కోతుల నివారణ కొరకు వివిధ సలహాలు సూచించారు ప్రజలందరూ కర్రలు పట్టుకొని కోతులను తరిమికొట్టాలని కొందరు సూచించినారు. అడవిలో ఆహారం దొరకక ఊరిలోకి వస్తున్నాయని, వాటికి అడవిలో సమృద్ధిగా ఆహారం దొరికేటట్లు చేస్తే ఊరిలోకి రావని, అందుకొరకు అడవిలో విపరీతంగా పండ్ల చెట్లు పెంచాలని కొందరు సలహా ఇచ్చినారు. అడవిలోని కోతులు ఊరిలోకి రాకుండా అడవి చుట్టూ సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, అటవీశాఖ మంత్రికి ఫిర్యాదు చేయాలని, అటవీ, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులపై ఒత్తిడి తేవాలని సలహాలు ఇచ్చారు. వివిధ ఉత్సవాల సందర్భంగా, పెండ్లి ల సందర్భంగా మిగిలిన ఆహారము కోతులకు వేయడం వలన అవి పట్టణ ప్రాంతానికి అలవాటు అయినవని అన్నారు. ఇంటిలో మిగిలిన ఆహారమును బయట పారవేయడం వలన కూడా కోతుల సంఖ్య ఎక్కువ కావడానికి కారణం అన్నారు. కోతులకు ఊరిలో ఆహారం దొరకకుండా చేస్తే అవి ఊరు విడిచి వెళ్లిపోయే అవకాశం ఉంది అన్నారు. కోతుల నివారణకు ప్రతి వీధికి ఒక కమిటీ వేసి, నివారణ ఉద్యమ సభ్యుల సంఖ్య పెంచుకున్న తర్వాత దాదాపు రెండువేల మందితో ర్యాలీ తీయాలనిఅన్నారు ఈ ర్యాలీ వల్ల కోతుల తీవ్రత ఎంత భయానకంగా ఉందో ప్రభుత్వానికి అర్థం అవుతుందని అన్నారు. కోతుల నివారణకు మన ప్రయత్నం మనం చేస్తూనే,

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఎంపీ ఎమ్మెల్యేల తో ఒత్తిడి పెంచాలని అన్నారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎమ్మెల్యే లను సైతం భాగస్వాములు చేయాలని అన్నారు. కోతులను నివారిస్తేనే ఇంటి పన్ను కడతామని మున్సిపాలిటీ వారికి చెప్పాలని అన్నారు. కోతులను నివారించిన వాళ్ళకే ఓట్లు వేయాలని, వాటి నివారణ గురించి ఆలోచించని నాయకులను ఎన్నికలలో ఓడించాలని అన్నారు. ఆడ మగ కోతుల కొరకు ప్రత్యేక పార్కులు నిర్మించి, వాటి చుట్టూ సోలార్ విద్యుత్ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో కోతుల సంఖ్య తగ్గుతుందని అన్నారు. రెండవ సమావేశంలో కోతుల నివారణ ఉద్యమ కమిటీ కార్యవర్గం వేయనున్నట్లు వారు తెలిపినారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయానికి వెళ్లి, మున్సిపల్ కమిషనర్ కు కోతులను నివారించాలని వినతి పత్రం సమర్పించినారు. ఈ కార్యక్రమంలో నివారణ ఉద్యమ బాధ్యులు కల్వకుంట్ల నారాయణ, కోతుల నివారణ ఉద్యమ కర్త అమంద శంకర్, తిమ్మాపూర్ విడిసి అధ్యక్షులు బీసీ రాజన్న, ఖానాపూర్ విడిసి అధ్యక్షులు సతీష్ రావు దేశ్ పాండే, పుర ప్రముఖులు బక్కశెట్టి లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, ఎం ఏ వకీల్, ఆర్య స్కూల్ గంగాధర్, అల్లెపు పీటర్, అల్లాడి వెంకటేశ్వర్లు, అంబేద్కర్ అంకులు, లాండేరి కిషన్, మైలారపు గంగాధర్, నడిమట్ల రమేష్, పుప్పాల ఉపేందర్, పి.అనిల్ రావు, ఎనుగందుల నారాయణ, డి సుధాకర్, అడిదెల మహేష్, రాజేందర్, నారాయణ, పిట్టల భూమన్న, ఎనుగందుల కుమార్, అమంద రాజలింగు, మెడికల్ రాము, రంజిత్, మడిగెల గంగాధర్, గోడపురం సందీప్, రాజ్ పురోహిత్ ఇందర్ సింగ్, జోగు శ్రీనివాస్, డి ప్రవీణ్, రాజ్ పురోహిత్ లాలూ సింగ్, కట్ట ఆశన్న, బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు కూతురును గ్రామాల నుంచి తరలించే వరకు ఉద్యమం కొనసాగుతుందని సమావేశంలో అన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం

# 9వ షెడ్యూల్లో చేర్చాలని నిరసన దీక్ష

**మంచిర్యాల, 25, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ లో శనివారం స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశానికి ప్రధానిని బిసిని చేసినమని గొప్పగా చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ బీసీ ఆకాంక్షలు బీసీల ప్రజాసామికవాటకై ఉద్యమ ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పెడచెవిన పెట్టడం బాధాకరమన్నారు. ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు ఈరోజు డబ్ల్యూ ఎస్ పేరుతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను ఐదు రోజుల్లో రాజ్యాంగ సవరణ చేసి 10 శాతం రిజర్వేషన్ కల్పించిన కేంద్ర



ప్రభుత్వం బీసీల పక్షపాతాన్ని చెప్పుకుంటున్న ప్రభుత్వం బీసీల న్యాయమైన వాటికై రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీల పక్షాన నిలబడాలని కోరుకుంటున్నామన్నారు. లేని పక్షంలో బిజెపి ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు ఎండగట్టి బీసీ సమాజం ముందు బిజెపిని దోషుగా నిలబడతామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్ణ శ్రీధర్, రాష్ట్ర నాయకులు గజ్జల వెంకటయ్య, శాకాపురి భీమ్సేన్, పంపరి వేణుగోపాల్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు నేనెలా నరసయ్య, పద్మశాలి జిల్లా అధ్యక్షుడు చెలగాని సుదర్శన్, శెట్టిపల్లి గట్టయ్య, కీర్తి బిక్షపతి, ధర్మాజీ మల్లేష్ ,సందనవేని మల్లేష్, చెలిమెల అంజయ్య, గక్కుల సంతోష్, గుమ్ముల లింగయ్య, గాండ్ల రాజకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్లో విద్యార్థులను చేర్పించండి.. విద్యాధికారి సంధ్యారాణి..

**చింతలమానేపల్లి, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి) :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలకేంద్రంలో గల ప్రాథమిక పాఠశాల (పాత పోలిస్ స్టేషన్)భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు(దివ్యాంగుల) గల పిల్లలకు సంబందించిన స్కూల్ కలదు. 5సంవత్సరాలనుండి 18 సంవత్సరాల లోపు పిల్లలకు చదువుతో పాటు ఫిజియోథెరపీ చేయించబడును. సదరం క్యాంపు లకు స్కూల్ తరుపున మేము తీసుకోని వెళ్తామని, పిల్లలకు ఏ సామాగ్రి అవసరమో అలింకో క్యాంపు ద్వారా ఇప్పించడం జరుగుతుంది. ఈ పాఠశాలకి పిల్లలను పంపించే తల్లిదండ్రుల,పిల్లల జాయింట్ అకౌంట్ కి,ఒక సంవత్సరానికిగాను,టాన్స్పోర్ట్ అలవెన్స్5000/-?, బాలికలకు అధనంగా2000/-?, ఎస్కార్ట్, అలవెన్స్ ( మల్టీపుల్ దిజబులిటీ)5000/-?, కంటిచూపు లోపం ఉన్నవారికి 600/-? కూడా ఇవ్వడం జరుగుతుంది కావున మన చింతలమనేపల్లి మండలంలో గల పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించండి, పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని, మనకు అందుబాటులో ఉన్న పిల్లలను భవిత సెంటర్ లో చేర్పించండి. పిల్లల భవిష్యత్తుకై ఈ సదావకాశం కల్పించుటకు విద్యాధికులు, యువకులు, ప్రజలు తమవంతుసహ కరించాలని, వారికి మనవంతుగా ఈ సహాయం చేయండి అని చింతల మానేపల్లి మండలవిద్యాధికారి, ఐఈఆర్పి -సంధ్యారాణి ప్రకటనలో తెలిపారు. 8186845259,మొబైల్ నంబరను సంప్రదించగలరు.

# ఎస్సి కాలనీల్లో సీసీ రోడ్లు డ్రైనేజ్‌ల నిర్మాణానికి భూమిపూజ

**– ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**





**నిర్మల్, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మామడ మండలం తాంద్ర గ్రామంలో సిఆర్ఆర్ గ్రాంట్స్ రూ. 40 లక్షలతో ఎస్సి కాలనీల్లో సీసీ రోడ్లు డ్రైనేజ్‌ల నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు మేడిసెమ్మ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, నాయకులు బాపు రెడ్డి, సాహెబ్ రావ్, హేమ్లా నాయక్, జాలం సింగ్, గోవర్ధన్ రెడ్డి, ధర్మన్న అశ్విన్ రెడ్డి, సూరి, మల్లేష్, రిత్విక్, మహేష్, గణేష్, రాములు, గంగారాం, ఎల్లయ్య, భూదేవి తో పాటు మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భాగ్యనగర్ కాలనీ అభివృద్దె ధ్యేయం అడ్వా శ్రీకాంత్ యువ నాయకులు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ భాగ్యనగర్ కాలనిలో గత సంవత్సరంలో ఎండాకాలంలో సమయంలో విద్యుత్ ఇబ్బందులు గమనించి కాలనీ యువ నాయకులు అద్వ శ్రీకాంత్ ఏఇ సంజీవ్ దృష్టి కి తీసుకెళ్లడం తో మళ్లీ రాబోయే వేసవికాలంలో 33 వార్డు కాలనీ ప్రజల కు ఇబంది కలగకుండా ఎన్టీఆర్ మార్గ్ లో నూతన బ్రేక్ డౌన్ పోల్ ను (ఎమర్జెన్సీ ఆన్ ఫిడర్) ను ఏఈ గారి ఆధ్వర్యంలో అమర్చడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సంజీవ్, ఫోర్ మెన్ రాజేశ్వర్, లైన్ ఇన్స్పెక్టర్ ముఖిమ్, లైన్మెన్ రమేష్ ఉన్నారు.

# సీఐటీయు సంఘంలో 83 మంది చేరిక

**– ఎస్ స్బి ఐ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 8 గంటల పని దినం**

**నిర్మల్, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈ రోజు సాయిబాబా టెంపుల్ వద్ద ఎస్ స్బి ఐ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి. 8 గంటల పని దినం కల్పించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి ఎస్ స్బి ఐ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కే హెచ్ ఎమ్ ఎఫ్ కంపెనీ వారు జీతాలు చెల్లించడం జరుగుతుంది, ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఉద్యోగుల హక్కుల రక్షణకు కట్టుబడి పనిచేయాలని నిర్ణయించారు. సమావేశంలో ఉద్యోగుల వేతనాలు, పని పరిస్థితులు, పని గంటలు (లేబర్ లాస్ ప్రకారం) వంటి అంశాలపై చర్చించారు. ఎస్ స్బి ఐ ఔట్సోర్సింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక. గౌరవాధ్యక్షులు, బొమ్మెనసురేష్ అధ్యక్షులుగా నరేష్ ఉపాధ్యక్షులుగా. వినోద్ నారాయణ, మోహన్, గంగాధర్, భూమన్న, ప్రధాన కార్యదర్శిగా జీవన్, సహాయ కార్యదర్శిగా. చరణ్ మహేష్, సాయి.



# మరణించిన కార్యకర్తల కుటుంబాలని పరామర్శించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్





**ఖానాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) :** కడెం మండలంలోని ధర్మాజిపేట్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రొడ్డ చందు కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది ఇదే గ్రామానికి చెందిన కార్యకర్త గాజుల నరేష్ గుండె పోటు వల్ల చనిపోయిన విషయం తెలుసుకొని కుటుంబాలని పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం అన్నారు నాయకులు కార్యకర్తలు తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు

# పేద కుటుంబాలకు గూడు కల్పించిండామే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్(పెంబి) అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** పెంబి గిరిజనమండలంలోని కోసగుట్ట గ్రామంలో గల పేద కుటుంబాలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు పి వి టీ జీ లకు గాను 33 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు కాగా భూమి పూజ చేసి మంజూరు పత్రాలు అందజేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ళు లేని వారికి విడతల వారిగా అందరికి ఇళ్ళు ఇస్తాం అన్నారు.. పేదలకి ఇళ్ళు ఇస్తు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శనంగా నిలుస్తుందన్నారు. ఇవే కాకుండా నియోజకవర్గం లో ప్రతి రంగంలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వప్నిల్ రెడ్డి ధనికని దయానంద్ తదితరులు పాల్గొన్నారు

# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి





**మంచిర్యాల, 25, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు మంచిర్యాల ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మాణం అవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో 129.25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ పనులు





**మంచిర్యాల, 25, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల పట్టణం పాత మంచిర్యాల శ్రీ లక్ష్మీ కాలనీ మున్సిపల్ పార్కులో క్లీన్ అండ్ గ్రీన్ పనులు వేగవంతం చేశారు. పార్కులో పిచ్చి మొక్కలు, అస్తవ్యస్తమైన వాకింగ్ ట్రాక్ విషయంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సహకారంతో మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి సునీతా కిషన్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది పార్క్ పనులను నిర్వహించారు.

## రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వ అధికారులు

– గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ అశోక్





**కొల్లాపూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ దగ్గర కేంద్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద 100% సబ్సిడీతో వేరుశనగ విత్తనాలను రైతులకు ఇవ్వాలని మంజూరు చేసింది. పట్టా పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఒక క్వింటాల్ చొప్పున ఇవ్వాలని నిబంధన ఉన్నది. గత నాలుగు రోజుల నుండి రైతులకు ఒక్కొక్క క్వింటాల్ చొప్పున ఇచ్చి, ఈరోజు రైతులకు 40 కిలోల చొప్పున ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ ముందు రైతులతో కలిసి నిరసన వ్యక్తం 40 కిలోలు వేరుశనగ పల్లీలు ఇస్తే రైతులు ఏ మూలన వేసుకొని పంటలు పండించుకుంటారు. కనీసం దుక్కులు దున్నించుకోవడానికి ఒక ఎకరానికి ట్రాక్టర్ దున్నడానికి ఒక గంట కిరాయి 1200 నుంచి 1500 వరకు ఇస్తున్నారు. 40 కిలోల వేరుశనగ పల్లీలు తీసుకొచ్చి ఏ రకమైన పంట వేసుకోగలరని ఒక్కొక్కరికి ఒక్కొక్క రకంగా ఇస్తే ఎలా పంటలు పండుతాయి. ప్రభుత్వ అధికారులు మోసం చేస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ప్రతి రైతుకు రెండు క్వింటాల నుంచి మూడు క్వింటాల వరకు వేరుశెనగ పల్లిలు ఇవ్వాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. వివిధ గ్రామాల రైతులు గిరిజనులు నిరసన లో పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో మహిళలు వెలిగించే ఉసిరి దీపాలకు ఎక్కువ శక్తి

– కార్తీక మాసంలో చేసే దీపారాధనకు కోటి జన్మల పుణ్య ఫలితం కలుగుతుందని నమ్మకం







**కొల్లాపూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.** కార్తీక మాసం చాలా పవిత్రమైన మాసం. ఈ నెలలో కొన్ని పరిహారాలను పాటించడం దీపారాధన చేయడం వలన ఎంతో పుణ్యం వస్తుందని మహిళల నమ్మకం. కార్తీక మాసంలో కచ్చితంగా వెలిగించాల్సిన శక్తి వంతమైన దీపాలు. కార్తీక మాసంలో చేసే దీపా రాధన కోటి జన్మల పుణ్య ఫలితం కలుగుతుందని నమ్మకం. అష్టైశ్వర్యాలు సిరిసంపదలని పొందవచ్చు, జన్మజన్మల పాపాలను కూడా పోతాయి అనే నమ్మకంతో మహిళలు దీపారాధన ఎక్కువగా కార్తీక మాసంలో చేస్తారు. అయితే దీపారాధన అంటే కార్తీక మాసంలో మనకి గుర్తొచ్చేది ఉసిరి దీపం. ఉసిరికాయలో వత్తులు వేసి, నెయ్యి పోసి దీపారాధన చేస్తారు. అలాగే పిండి దీపాన్ని కూడా చాలామంది వెలిగిస్తూ ఉంటారు. కార్తీకమాసంలో వెలిగించాల్సిన దీపాల గురించి ఈ రోజు తెలుసుకుందాం. ఐశ్వర్యం కలుగుతుంది. కార్తీకమాసంలో ఎన్ని దీపాలు వెలిగిస్తే అంత ఐశ్వర్యం కలుగుతుంది. శక్తివంతమైన దీపాలు వెలిగించి శివుని ఆరాధిస్తే ఎక్కువ రెట్లు ఫలితం పొందవచ్చు. ఈ నెల రోజులు కూడా ఆడవాళ్లు తెల్లవారుజామున నిద్రలేచి ఇంట్లో దీపారాధన చేయాలి. తులసి కోటను పూజించాలి. తులసి పూజకు ఎంతో విశిష్టత ఉంది. విపరీతమైన ఐశ్వర్యాన్ని పొందవచ్చు. తులసి కోట ముందు దీపం వెలిగిస్తే ఆర్థిక సమస్యలన్నీ కూడా తొలగిపోతాయి, ఆర్థికపరంగా కలిసి వస్తుంది. కోటి సోమవారాలు ఉపవాసం చేసినంత ఫలితం కార్తీక మాసంలో నది స్నానం చేస్తే కూడా ఎంతో పుణ్యం వస్తుంది. రోజూ కుదరకపోతే సోమవారం అయినా కచ్చితంగా చేయండి. కార్తీక సోమవారం ఉపవాసం ఉంటే కూడా చాలా మంచిది. అక్టోబర్ 30న వచ్చే సోమవారం నాడు ఉపవాసం ఉంటే, కోటి సోమవారాలు ఉపవాసం చేసినంత ఫలితం కలుగుతుంది. మహిళల నమ్మకం.

## కోర్ట్ డ్యూటీ అధికారులకు కోర్ట్ లైజన్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ జానకి







**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) అక్టోబర్ 25.** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో కోర్ట్ డ్యూటీ అధికారులకు కోర్ట్ లైజన్ అధికారులతో శనివారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ డి. జానకి ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి కేసులో బాధితులకు న్యాయం జరుగేలా పోలీస్ అధికారులు సమయపాలనతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కోర్టులకు సంబంధించిన అన్ని రకాల విధులు పత్రాలు సాక్ష్యాధారాలు నిర్ణీత సమయంలో సమర్పించడంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. అలాగే ప్రతి కేసు నందు ప్రస్తుత స్థితిని వివరంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో అదిగి తెలుసుకోవాలన్నారు కోర్ట్ డ్యూటీ లైజన్ అధికారులకు సంబంధిత ఫైళ్లు సాక్షులు పత్రాలు సమయానికి కోర్టులో సమర్పించే విధంగా స్పష్టమైన సూచనలు చేయాలన్నారు. సాక్షులను హాజరుపరిచే విషయంలో సమయపాలన పాటించి న్యాయపరమైన ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం. డిసిఆర్బి డీఎస్పీ రమణారెడ్డి. డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మద్దూర్. ఐటీ సెల్ ఎస్ఐ రవి. కోర్ట్ లైజన్ అధికారులు. కోర్ట్ డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు

– మొబైల్, ఈమెయిల్ రక్షణకు చిట్కాలు







**నారాయణపేట జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి అక్టోబర్25):** డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ.. ఇలాంటి అవగాహన సదస్సులు ప్రజల్లో డిజిటల్ బాధ్యతా భావం పెంచి, సైబర్ భద్రతా సంస్కృతిని బలపరుస్తాయని తెలిపారు. సదస్సులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, సైబర్ నిపుణుడు మరియు అడ్వకేట్ రూపేష్ మిత్తల్, హైదరాబాద్ కు చెందిన సూర్యప్రకాశ్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఈమెయిల్ అకౌంట్లు, మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించిన పలు చిట్కాలు, సైబర్ హైజీన్ పాటించే విధానాలు, మరియు మొబైల్ ఫోన్‌లో భద్రతా సెట్టింగులు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా సదస్సులో పాల్గొన్న వారికి నిపుణులు పాస్‌వర్డ్‌ల వినియోగం, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, సాఫ్ట్‌వేర్ అప్ డేట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. మొబైల్ భద్రత కోసం అవసరమైన అనుమతులు నిలిపివేయడం, ధృవీకరించని యాప్‌లను ఉపయోగించకపోవడం, ప్రైవసీ సెట్టింగులను సరిగా అమలు చేయడం వంటి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూపేష్ మిత్తల్ సైబర్ భద్రత అవగాహనతో మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ తమ డేటా ప్రైవసీని కాపాడుకునేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం చివరలో ప్రశ్నోత్తర సమావేశం నిర్వహించగా ఇందులో పాల్గొన్నవారు ఈమెయిల్ రక్షణ, మొబైల్ భద్రత, ఆన్‌లైన్ మోసాలను నివారించే మార్గాలపై ప్రశ్నలు అడిగి నిపుణుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ. రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ధన్వాడలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి





**ధన్వాడ అక్టోబర్ 25(ప్రజా జ్యోతి )** ధన్వాడ మండల పరిధిలోని ఎమ్ ఆర్ ఓ కార్యాలయం దగ్గర ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది ధన్వాడ మండలం లో మొత్తం 126 చెక్కులు రావడం జరిగింది సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంది అన్ని రాష్ట్ర అభివృద్ధి కి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో సింధుజ ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి నారాయణ పేట మార్కెట్ కమిటీ అధ్యక్షులు సదా శివ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరహరి సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం రాబోయే సోమవారం (తేదీ 27-10-2025) రోజున సాధారణంగా జరిగే కలెక్టరేట్ మీటింగ్ హాల్ (%×ణూఙ%) లో కాకుండా, ఆర్.డి.ఓ కార్యాలయం సమావేశ మందిరం (రూమ్ 3), వనపర్తి లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో 27వ తేదీన ఎక్సైజ్ శాఖ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం నిర్వయించబడిన కారణంగా ప్రజావాణి ప్రదేశం తాత్కాలికంగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు ఈ విషయాన్ని గమనించి, నిర్దిష్ట సమయానికి ఆర్.డి.ఓ కార్యాలయం సమావేశ మందిరం వద్ద హాజరుకావలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఈ ఓ దీప్తి రెడ్డి పై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేయాలి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్25:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఈవో దీప్తి రెడ్డి పై కేసు నమోదు చేయాలి. కూరగాయల శ్రీలత.కూరగాయల టెండర్ ఆమె అన్న మతస్థురాలు అనే కారణంగా కూరగాయల టెండర్ రద్దు చేసిన వేమ్యంలో ప్రజా సంఘాల నాయకులతో కలిసి అలంపూర్ పోలీస్‌స్టేషన్‌లో కూరగాయల టెండర్ శ్రీలత పిర్యాదు చేసారు.

## నారాయణపేట జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి అక్టోబర్25):** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఈవీఎం గోడౌన్ లో ఈవీఎంలు కట్టు దిట్టమైన భద్రత మధ్య ఉన్నాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. శనివారం ఇక్కడి ఈ వీ ఎం గోడౌన్ ను ఆయన పరిశీలించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా గోడౌన్ ను సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను చెక్ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. రామచందర్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు అఖిల ప్రసన్న, రాణి దేవి, సిబ్బంది ఉన్నారు.

## మద్దూర్ బస్ స్టాండ్‌లో అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

– గుంతలుగా మారిన మద్దూరు బస్టాండ్
– గుంతలకు కనీసం మట్టి వేయాలని ప్రయాణికుల ఆవేదన
– పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్23:** నారాయణపేట జిల్లా మద్దూర్ బస్టాండ్ లో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. బస్ స్టాండ్‌లు ప్రయాణికులకు ముఖ్యమైన కేంద్రాలు. అయితే, మద్దూర్ బస్ స్టాండ్‌లలో మరుగుదొడ్ల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. అపరిశుభ్రత, నీరు లేకపోవడం, దుర్వాసన వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. అపరిశుభ్రమైన మరుగుదొడ్ల వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా, జ్వరం, వాంతులు, అతిసారం వంటి జీర్ణవ్యవస్థ సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువ. ప్రజా రవాణా వ్యవస్థలో భాగంగా మరుగుదొడ్లు ప్రాథమిక సౌకర్యం. ఈ సౌకర్యం లేకపోవడం లేదా అపరిశుభ్రంగా ఉండటం ప్రజలకు అవమా నకరంగా అనిపిస్తుంది. ముఖ్యంగా ఈ మరుగుదొడ్లకు నీరు సౌకర్యం లేదు కాబట్టి నేను శుభ్రం చేయలేక పోతున్నానని అక్కడున్న వర్కర్ ఆరోపించారు. అదేవిధంగా వర్షం పడ్డాదంటే మద్దూర్ బస్టాండ్ మొత్తం చిత్తడి చిత్తడి గానే మారుతుంది. కావున అధికారులు స్పందించి మద్దూర్ బస్టాండ్ లో ఉ న్నటువంటి మరుగుదొడ్లను శుభ్రం చేసి మరియు బస్టాండ్ లో ఉన్నటువంటి గుంతలను పూడ్చాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

## ఏడాదిలో ఒకేసారి నీళ్లు తాగి ఉపవాసం ఉండే పక్షి

– వర్షాకాలంలో ఆకాశం నుండి పడే మొదటి
– వర్షపు చుక్కను చటక్ పక్షి తాగుతుంది



**కొల్లాపూర్ అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.** సంవత్సరానికి ఒకేసారి స్వాతి నక్షత్రం వర్షపు చినుకులతో దాహం తీర్చుకుంటుంది. ఆశ నిరీక్షణకు ప్రతీకగా నిలిచే ఈ వలస పక్షి, వర్షాకాలంలో ఎక్కువిలుండి వస్తుందో తెలియదు కానీ వర్షాకాలంలో మాత్రమే కనబడుతుంది, కీటకాలను ఆహారంగా తీసుకుంటూ, వర్షం కోసం ఆకాశం వైపు ఎదురుచూసేపక్షి, ఏడాదిలో ఒకే సారి నీళ్లు తాగి ఉపవాసం ఉండే పక్షి సంవత్సరానికి ఒకసారి నీరు తాగే పక్షి వినేందుకు ఆశ్చర్యంగా ఉన్నా అలాంటి పక్షి ఒకటి ఉంది. మనుషులు నీళ్లు తాగకుండా ఒక్క రోజు ఉంటేనే చచ్చిపోతాం ఏమో అన్నట్లు ఉంటుంది. అలాంటిది ఇంత చిన్న ప్రాణం. ఆ పక్షి ఎలా ఉంటుందో కదా, సదరు పక్షి పేరు చటక్. ఈ పక్షి స్వాతి నక్షత్రంలో మాత్రమే నీరు తాగుతుంది. వర్షాకాలంలో ఆకాశం నుండి పడే మొదటి వర్షపు చుక్కను చటక్ పక్షి తాగుతుంది. మన దేశంలో చటక్ పక్షిని ఆశ, నిరీక్షణకు చిహ్నంగా భావిస్తారు. ఈ పక్షి ఎల్లప్పుడూ ఆకాశం వైపు ముఖం పెట్టి వర్షం కోసం వేచి ఉంటుంది. ఇది ఆశ, నిరీక్షణకు చిహ్నం. చటక్ కోకిల జాతికి చెందిన పక్షి. ఈ పక్షి రంగు నలుపు, తెలుపు కలిసి ఉంటుంది. దాని తలపై ఒక కోణాల చిహ్నాన్ని కలిగి ఉంటుంది. అందుకే ఈ పక్షి చాలా అందంగా కనిపిస్తుంది.

## మద్దూర్‌లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

– పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఓ వరం: పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి అక్టోబర్25:** మద్దూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం రోజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ నర్సిములు మాట్లాడుతూ. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచుల తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 158 మంది లబ్ధిదారులకు గాను రూ.15,818,328 విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి పథకం, మరియు అనేక గ్యారంటీలు అమలు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్ది భీమప్ప, మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, తహసీల్దార్ మహేష్ గౌడ్, ఆర్ ఐ అమరేందర్, రికార్డ్ అసిస్టెంట్ అనంతయ్య, వెంకట్ రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి) :** డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహరిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని. చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పొక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్.ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని. చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపొందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించొద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుండాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని. పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్, జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో; స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సిలో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డిలో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బిఎల్‌ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డిలలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్‌ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బిఎల్‌ఓలు బిఎల్‌ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి,డిలను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కె నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోతలపై హార్వెస్టర్ మిషన్ యజమానులకు/డ్రైవర్లకు, ఐకెపి మహిళలకు, రైతులకు అవగాహన

- పూర్తిగా పక్వానికి వచ్చిన తరువాతనే వరిచేల కోతలను ప్రారంభించాలి
- హార్వెస్టర్ ఆర్పిఎం 18 నుండి 20 లోపు ఉండాలి
- మాయిశ్చర్ రోజు చెక్ చేయాలి
- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ







**రాయపర్తి అక్టోబర్ 25 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం వరి కోతలు ప్రారంభం కావడంతో హార్వెస్టర్ మెషిన్ యజమానులకు/డ్రైవర్లకు, ఐకెపి మహిళా సంఘాల సభ్యులకు, రైతులకు వరి కోతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయశాఖ అధికారి కునమల్ల అనురాధ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ హార్వెస్టర్ ఆర్ పి ఎం స్పీడ్ 18-20 పెట్టాలని సూచించారు. బ్లోయర్ ఆన్ లో ఉండాలి, పూర్తిగా పక్వానికి వచ్చిన తరు వాతనే కోతలు కోయాలి అని సూచించడం జరిగింది, వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం కావడం తో అందరు ఐకెపి సెంటర్ ఇంచార్జ్ లకు సీరియల్ ప్రకారం రైతుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చెయ్యాలని , మాయిశ్చర్ రోజు చెక్ చెయ్యాలని, పాడీ క్లీనర్ లో తప్పనిసరిగా క్లీన్ చేసి ఎఫ్ ఈ క్యూ నిబంధనల ప్రకారం కొనుగోలు చెయ్యాలని సూచనలు చెయ్యడం జరిగింది. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్ర ప్రభుత్వము వారు, ఈ వానాకాలం పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టుట జరిగింది. కపాస్ - కిసాన్ అనే యాప్ లో, ప్రభుత్వానికి పత్తి అమ్ముకొనుటకు, మార్కెట్ కు వెళ్లే, మూడు రోజుల ముందుగా విధిగా స్లాట్ బుక్ చేసుకొనవలెను. దీని కొరకు రైతు సోదరులు పాటించవలసిన కొన్ని ముఖ్యమైన నియమ నిబంధనలుఈ సంవత్సరం, 8% తేమ ఉన్నటువంటి పత్తికి కేంద్రప్రభుత్వం నిర్ధారించిన కనీస మద్దతు ధర 8,110 రూపాయలు. ఈ వాన కాలం 2025లో పండిన పత్తి పంటను కనీస మద్దతు ధరకు, ప్రభుత్వానికి అమ్ముకొనుటనమోదైనటువంటిపత్తి పంట వివరాల రైతుల జాబితా, సెల్ ఫోన్ నెంబర్లతో సహా, మీ యొక్క గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో వ్యవసాయ శాఖ సిబ్బంది, అతికించడం జరుగుతుంది. అట్టి జాబితాలో, ఉన్నటువంటి సెల్ ఫోన్ నెంబర్, ప్రస్తుతం కూడ పనిచేయుచున్నట్లయితే , సరే ఒకవేళ అట్టి సెల్ ఫోన్ నెంబర్ ప్రస్తుతం పని చేయకపోతే, మీ ఏఈఓ వద్ద,ఆ రైతు, తన యొక్క ప్రస్తుతం పనిచేయుచున్న సెల్ ఫోన్ నెంబర్ను , ఖచ్చితంగా కపాస్ - కిసాన్ యాప్ లో మార్చుకోవాలి. కపాస్ - కిసాన్ యాప్ లో, గూగుల్ ప్లే స్టోర్ లో నుండి, కపాస్- కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, ప్రభుత్వానికి కనీస మద్దతు ధర తో.. మార్కెట్కు అమ్ముకునే 3 రోజుల ముందు ప్రస్తుతం పని చేయుచున్న, రైతు యొక్క సెల్ నెంబర్ ను ఎంటర్ చేసి, అదే సెల్ నెంబర్కు వచ్చిన ఓటీపీని, తిరిగి ఎంటర్ చేసి విధిగా స్లాట్ ను బుక్ చేసుకొనవలెను. మార్కెట్కు తీసుకుని పోయే క్రమంలో.. పత్తి రైతులు ఖచ్చితంగా పాటించవలసినవి.. ఏరిన పత్తిని,బాగా ఎండబెట్టుకొని తేమ శాతం ఖచ్చితంగా 8% నుండి 12% ఉండే విధంగా చూసుకుని, చెత్తాచెదారం లేకుండా ఉండే విధంగా చూసుకోవాలి. అలాగే ఎట్టి పరిస్థితుల్లోను యూరియా/ డిఎపి ఇతర ఎరువుల యొక్క లేదా ఇతర ప్లాస్టిక్ సంచులలో... ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తిని మార్కెట్‌కి తీసుకుపోరాదు. పత్తిని లూజుగా మాత్రమే వాహనాలలో తీసుకువెళ్లాలి . లేనిచో, తప్పనిసరి పరిస్థితిలో, పాత చీరలలో గాని/నూలుతో తయారుచేసిన దుప్పట్లలో గాని కట్టి తీసుకొని వెళ్ళాలి. పత్తి ఏరునప్పుడు కూలీలు తప్పనిసరిగా నూలు బట్టలు లేదా పాత చీరలు ఉపయోగించి పత్తి తీసి ఇంటికి తెచ్చినప్పుడు కూడా తప్పనిసరిగా నూలు చీరలు/ దుప్పటలు వాడవలెను. లేకపోతే, ప్లాస్టిక్ సంచులకు సంబంధించిన, చిన్న చిన్న ముక్కలు, పత్తిలో కలిసిపోయి, తద్వారా నాణ్యత తగ్గిపోయి, రైతుకు చెల్లించే పత్తి ధర తగ్గించబడి ,రైతుకు నష్టం వాటిల్లునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కూనమళ్ళ అనురాధ, మండల అధికారులు ఎం ఆర్ వో శ్రీనివాస్, ఎం పీ.డి ఓ కిషన్,ఎం ఏ వో గుమ్మడి వీరభద్రం, రాయిపర్తి సొసైటీ చైర్మన్ కుందూరు రాంచంద్ర రెడ్డి , ఏ పీ ఎం, ఏ ఈ ఓరైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సందర్శన మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ



**చెన్నారావుపేట అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** మండల విద్యాధికారిణి బైరి సరళ ప్రాథమిక పాఠశాల చెన్నరావుపేట ను ప్రేయర్ టైమ్ లో సందర్శించటం జరిగింది. పాఠశాల రికార్డ్స్ తనిఖీ చేయటం జరిగినది. తరగతి గది లో ఉపాధ్యాయుల భోధనను పరిశీలించి తగు సూచనలు అందించారు. విద్యార్థుల అందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, స్వచ్ఛ పక్వడా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఇల్ల సూరయ్య గారు, ఉపాధ్యాయులు పూదోట అనిల్ కుమార్, మర్రి రాజు, మంజుల, కన్యదరా అనిల్ కుమార్ మరియు భూక్యా క్రాంతి పాల్గొనడం జరిగింది.

# దశ దిన కర్మకు హాజరైన మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** దశ దిన కర్మకు మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై బాధిత కుటుంబాన్నీ పరామర్శించారు.. అమీనాబాద్ గ్రామానికి చెందిన ఎర్ర సుగుణమ్మ ఇటీవల మరణించగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వారి స్వ గృహానికి చేరుకొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులైన వెంకట్ రెడ్డి మల్లా రెడ్డి లను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ మండల కార్యదర్శి వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ నారాయణ రెడ్డి తిరుపతి రెడ్డి నర్సయ్య గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రాంచందర్ నాయక్ ప్రభాకర్ రహిమోద్దీన్ నాని స్వామీ మల్లా రెడ్డి మలోత్ బీమా తిరుపతి కొమురా రెడ్డి రఘు అబ్బి రెడ్డి యాకుబ్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో ఘనంగా నాగుల చవితి వేడుకలు





**హసన్‌పర్తి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి గ్రామంలోని బొత్తులకుంట్ల నాగమయ్య గుడిలో నాగుల చవితి పంచమి వేడుకలను గ్రామ ప్రజలు, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. నాగమయ్య గుడి చైర్మన్ మీసం పాపిరెడ్డి మాట్లాడుతూ, "కార్తీక మాసంలో ప్రత్యేక ప్రాధాన్యమున్న హిందూ పండుగ నాగుల చవితి. ఈ రోజున మహిళలు నాగదేవతను పూజించి కుటుంబ సుఖశాంతులు, ఆరోగ్యం, సౌభాగ్యం కోరుకుంటారు. నాగేంద్రుని ఆశీస్సులతో ప్రతి ఇంట శాంతి, ఆనందం, సంపదలు చేకూరాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు గుడి అభివృద్ధికి సహకరిస్తున్న తీరు అభినందనీయమని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా ఇతర గ్రామాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి నాగదేవతను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులతో పాటు డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, గుడి చైర్మన్ వీసం పాపిరెడ్డి, రమేష్ అయ్యగారు, జన్ను రవీందర్, ఇమ్మడి రాజేందర్, దూడల ప్రకాష్, తాళ్ల మధు, వేల్పుల సాయి యాదవ్, బిగుళ్ల సురేష్, వల్లాల ప్రభాకర్, వినయ్, గరిగే రాజు, వీసం అనిల్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 నవంబర్ 6, 7, 8 తేదీలలో ఎంఏ తెలుగు రెండవ సంవత్సరం ఇంటర్నల్ పరీక్షలు

హనుమకొండ, 25అక్టోబర్ (ప్రజాజ్యోతి) : సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 2024-2025 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ సంవత్సరం ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు విద్యార్థుల కోసం మొదటి ఇంటర్నల్ పరీక్షలు 2025 నవంబర్ 6, 7, 8 తేదీలలో నిర్వహించబడనున్నా యని పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో పాల్గొనే విద్యార్థులు, మరిన్ని వివరాల కోసం క్రింది సెల్ నెంబర్లను సంప్రదించవచ్చు :99891 39136, 99894 17299 అని తెలియచేశారు.

# ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నమోదు కార్యక్రమం పెండింగ్‌లో ఉన్న విడుదల చేయాలి

**- జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**



**పరకాల,అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి) :** ఎస్ఎఫ్ఐ పరకాల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్, శారద హై స్కూల్‌లో నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని, ఎస్ఎంహెచ్ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కార్యదర్శి ప్రేమ్, పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, పట్టణ కార్యదర్శి సాయి తేజ విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్య స్వీకరణ వాహనాన్ని ప్రారంభించిన కమిటీ



**పరకాల, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి) :** పరకాలలో శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో నవంబర్ 3న నిర్వహించే మహా రుద్రయాగానికి పరకాల పట్టణంలో ప్రతి ఇంటి నుండి ధాన్యాన్ని సేకరించే కార్యక్రమాన్ని శనివారం రోజు మహా రుద్ర యాగ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పరకాల పట్టణములోని ప్రతి వీధులలో ప్రతి ఇంటి సమీపమునకు నగరోత్సవ వాహనము వెళ్ళి పరకాల ప్రజల ఇంటి నుండి ధాన్యమును స్వీకరించడం జరుగుతుందని నగర ప్రజలందరూ తమ ఇంటికి వచ్చిన వాహనానికి ధాన్యాన్ని సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమములో కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్ర యాగ కమిటీ అధ్యక్షుడు ఎర్రం లక్ష్మన్న, మాజీ చైర్మన్లు గందె వేంకటేశ్వర్లు, చందుపట్ల నరసింహారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, గందె రవి, ఆముదాలపల్లి అశోక్, పావుశెట్టి అనిల్, గంజి వెంకటరెడ్డి, మొలుగూరి వెంకట్, సావులరామ్ , వసంత, పావుశెట్టి వెంకటేశ్వర్లు, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, ద్విచక్ర వాహనం ఢీ ప్రమాదంలో ఇరువురికి గాయాలు





**హసన్‌పర్తి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం బావుపేట క్రాస్‌రోడ్ వద్ద సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న దాడి ప్రభాకర్ హసన్‌పర్తి వైపు నుండి బావుపేట గ్రామం వైపు వెళ్తుండగా,ఎల్కతుర్తి వైపు నుండి హసన్ పర్తి వైపు వెళ్తూ ఆటో నడుపుతున్న పవన్ ఎదురెదురుగా ఢీ కొనడంతో ఇరువురి తలలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ ప్రకాష్, పైలట్ నాగరాజు గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# బుర్ర రమేష్‌ను పరామర్శించిన జీఎంఆర్‌ఎం ట్రస్ట్ చైర్మన్ గండ్ర గౌతంరెడ్డి



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, అక్టోబర్ 25 :** శనివారం రోజున హైదరాబాదులో నర్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీ లో బుర్ర రమేష్ ఇల్లు అగ్నిప్రమాదంలో దగ్ధమైన విషయం తెలుసుకున్న జీఎంఆర్‌ఎం ట్రస్ట్ చైర్మన్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు గండ్ర గౌతం రెడ్డి గారు బుర్ర రమేష్ ని పరామర్శించి అగ్ని ప్రమాదం ఎలా జరిగిందో అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి అన్ని విధాలుగా బుర్ర రమేష్ ని ఆదుకుంటానని హామీ ఇచ్చినారు. నువ్వు ఎట్టి పరిస్థితుల్లో అధైర్య పడొద్దు అని ధైర్యం చెప్పినారు. వారి వెంట యూత్ ప్రెసిడెంట్ బుర్ర రాజు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రీకరణ దరఖాస్తులకు ఆహ్వానం

**- మండల వ్యవసాయ అధికారి రజిత బన్న**



**నల్లబెల్లి/ అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రైతు సోదరులు వ్యవసాయ యంత్రీకరణ కార్యక్రమం కింద వివిధ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలని. మండల వ్యవసాయ అధికారి రజిత బన్న. శనివారం తెలిపారు. ఇందుకోసం నల్లబెల్లి రైతు వేదిక వద్ద దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయన్నారు. అందుబాటులో ఉన్న పనిముట్లు: బ్యాటిరీ స్ప్రేయర్స్ - 147, పవర్ స్ప్రేయర్స్ - 31, ట్రాక్టర్ పనిముట్లు, బ్రష్ కట్టర్స్ - 02, పవర్ వీడియోర్స్ - 01, స్ట్రా బేలర్స్ - 02, పవర్ టిల్లర్ - 01. దరఖాస్తులు నేరుగా రైతు వేదిక, లేదా మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సమర్పించవచ్చు. ఎస్సీ. ఎస్టీ రైతులకు మహిళా రైతులకు 50% సబ్సిడీ, ఇతరులకు 40% సబ్సిడీ లభిస్తుంది. దరఖాస్తు చేసుకునే చివరి తేదీ: 30.10.2025 వరకు రైతులు అప్లికేషన్ ఫారమ్‌తో పాటు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ జతచేసి సమర్పించాలని మరిన్ని వివరాల కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు కిరణ్ ఎంపిక



చిట్యాల **అక్టోబర్ 25** (ప్రజాజ్యోతి) : అక్టోబర్ 25, మండల కేంద్రానికి చెందిన గురుకుంట్ల కిరణ్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైనట్లు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవోస్ వ్యవస్థాపకులు చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. నవంబర్ 5న హైదరాబాదులోని కవాడిగూడలో ఈ అవార్డును ప్రధానం చేస్తున్నట్లు వివరించారు.

# పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**చిట్యాల(ప్రజాజ్యోతి) అక్టోబర్ 25 :** స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు ఎస్సై జి శ్రావణ్ కుమార్ శాంతి భద్రతల పరిరక్షణ, పోలీస్ పరికరాల ప్రదర్శన కమ్యూనికేషన్స్ పరికరాలు వాటి పనితీరును విద్యార్థులకు ఉపయోగించే తీరును వివరించారు. రిసెప్షన్ వ్యవస్థ కేసు డైరీలు ఇతర అంశాలు సైబర్ నేరాలు, మహిళ భద్రత షీ టీమ్స్ ల అంశాలపై విద్యార్థులతో కలిసి చర్చించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్సై హేమలత పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## గోరక్షకులపై తుపాకీ దాడిని నిరిరసిస్తూ వి హెచ్ పి ర్యాలీ

మిర్యాలగూడ, అక్టోబర్ 25,( ప్రజాజ్యోతి ):
గోరక్షకులపై ముష్కర మూకల తుపాకీ దాడులను నిరసిస్తూ శనివారం మిర్యాలగూడ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులు గంజి సుధాకర్, రాపర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ




భాగ్యనగర్ లోని రాంపల్లి వద్ద అక్రమ గోవుల రవాణాను అడ్డుకున్న సోనుసింగ్ పై ఇబ్రహీం అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి విచక్షణ రహితంగా తుపాకీతో కాల్పులు జరపటం అమానుషమన్నారు. రాష్ట్రంలో పాలన ఆటవికి రాజ్యాన్నితలపిస్తుందన్నారు. గోహత్య నిషేధ చట్టాన్ని అమలు పరచాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడికి ముష్కర మూకలకు కొమ్ముకాస్తుందన్నారు. ఈ దారుణానికి పాల్పడిన నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ర్యాలీ అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఎస్పి కె రాజశేఖర్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తల్లం వెంకన్న, మచ్చ గిరి,గౌరు ప్రవీణ్, కిరణ్ రాజ్, ఆవుల నరేష్, మహేందర్, చెరుపల్లి కరుణాకర్, గూడూరు శ్రీనివాస్, రామకృష్ణ, బిజెపి రాష్ట్ర నాయకుడు సాధినేని శ్రీనివాస్ రావు, రేపాల పురుషోత్తం రెడ్డి, చిలుకూరి శ్యామ్, ఉప్పల లక్ష్మారెడ్డి, బంటుగిరి, పెద్దమాం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన బాయ్స్ గురుకుల విద్యార్థులు

మిర్యాలగూడ, అక్టోబర్ 25,( ప్రజాజ్యోతి ):
పట్టణంలో టిజీ డబ్ల్యూ ఆర్ జె సి బాయ్స్ గురుకులానికి చెందిన విద్యార్థులు ఇటీవల నల్లగొండలో జరిగిన ఇండియా స్కూల్ గేమ్స్



ఫెడరేషన్ లో పలు విభాగాలలో ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఇస్లావత్ కృష్ణ శనివారం తెలిపారు. చదరంగం పోటీలలో జి భరత్ రెండో స్థానం సాధించగా, 200,400 మీటర్ల పరుగు పందెంలో బి. గోపీచంద్ మొదటి స్థానం, షాట్ పుట్, డిస్కస్ త్రో లో ఆర్. రాగ్యా నాయక్ మొదటి స్థానం లో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం ప్రతిభావంతులైన విద్యార్థులను, పిడి,పిఇ టిలను ప్రిన్సిపల్ అధ్యాపక బృందం అభినందించారు. ముందు ముందు మరింత ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## కళాశాలలో సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి

నాంపల్లి, అక్టోబర్,25(ప్రజా జ్యోతి)
నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న పరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న , కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు వినతిపత్రం అందజేశారు. శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసి ..వారు సమస్యలను విన్నవించారు. కళాశాలలో అదనపు తరగతి గదులు, నీటి శుద్ధి ప్లాంట్ ,ప్రహరి నిర్మాణం కోసం సహకరించాలని వారు కోరారు.ఈ విషయమై ఎమ్మెల్యే



రాజగోపాల్ రెడ్డి స్పందిస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు సహకరిస్తామన్నారు. నాంపల్లిలో వివిధ రకాల విద్యాలయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న ,అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు, శిరీష, బ్రహ్మాచారి, మహేష్ రెడ్డి, లోకేష్ కుమార్, మధుసూదన్, సృజన్ కుమార్, రజియా బేగం, నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో చెరువులను తలపిస్తున్న రోడ్లు

నాంపల్లి, అక్టోబర్ , 25 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని రెండో వార్డు ముదిరాజుల కాలనీలో చెరువులను తలపించే విధంగా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. సిపిఎం పార్టీగా గతంలో మండల కేంద్రంలో



ఉన్న రోడ్లు డ్రైనేజీల గురించి గతంలో సిపిఎం పార్టీ వినతి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో ఉన్న సిసి రోడ్లు మరమ్మతులు చేసి బాగు చేయాలన్నారు. చినుకు రాలితే చాలు చెరువులను తలపించే విధంగా రోడ్లు గుంతలలో నీళ్లు చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.వర్షాకాలం కావడంతో నీరు నిలువ ఉండి మొరిగినీరు దోమలు, ఈగలు, డెంగ్యూ ,మలేరియా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా స్థానిక సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలన్నారు.

# విజయోస్తు.. ఉద్యోగ ప్రాప్తిరస్తు

### మెగా జాబ్ మేళా కు తరలిన ఉద్యోగార్థులు
### బస్సులు ఏర్పాటు చేసి, ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి):
రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్




రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా లో కొలువులు సాధించాలంటూ ఉద్యోగార్థులకు శుభాకాంక్షలు చెప్పి సాగనంపారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి(బి ఎల్ ఆర్).మెగా జాబ్ మేళా లో తమ అదృష్టం పరీక్షించుకోవడం కోసం శనివారం మిర్యాలగూడ నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలి వెళ్లారు. ఉద్యోగార్థుల సౌకర్యం కోసం స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్న అభ్యర్థులు బస్సుల్లో బయలుదేరగా బి ఎల్ ఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 250 పెద్ద పరిశ్రమలు దాదాపు 5000వేల ఉద్యోగ, ఉపాధి కల్పించే లక్ష్యం తో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగులుసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళా లో



భారీ సంఖ్యలో అభ్యర్థులు నమోదు చేసుకోవడం తో వారి కి మెరుగైన సౌకర్యాలుకల్పించేందుకు అదనంగా రెండవ రోజు (ఆదివారం) కూడా కార్యక్రమంనిర్వహించనున్నట్లు ఇప్పటికే మంత్రి ఉత్తమ్ ప్రకటించారని కావున నిరుద్యోగులు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. రాష్ట్రం లో నిరుద్యోగ నిర్మూలన కోసం రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల నియామకం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రయివేట్ సెక్టార్ లో కూడా ఉద్యోగాల కల్పన చేపట్టి తన చిత్తశుద్ధి నిరూపించుకుంటుందని అన్నారు.త్వరలోనే కొన్ని మెగా పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి మిర్యాలగూడ లో కూడా జాబ్ మేళా నిర్వహించేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

### - బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ, అక్టోబర్ 25,( ప్రజాజ్యోతి ):
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు అగ్రవర్ణాలకే సముచిత స్థానం కల్పిస్తూ బీసీలను అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలకే నామినేటెడ్ పదవులు పెద్ద సంఖ్య లో ఇచ్చిన సందర్భం బీసీలు గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో అగ్రవర్ణ పాలన నడుస్తుంది తప్ప బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందడుగులు వేయడం లేదన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్న ప్రభుత్వం కనీసం జిల్లా అధ్యక్ష పదవులలో అయినా బీసీలకు సముచిత



స్థానం కల్పించకపోతే స్థానిక ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గా వాడుకుంటున్న అన్ని రాజకీయ పార్టీలకు బీసీలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోని ఉన్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో ఏ ఎమ్మెల్యే గెలవాలన్నా బీసీల ఓట్లే అతి కీలకం అన్న విషయం కాంగ్రెస్ పార్టీగుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పగిడి జీడయ్య యాదవ్ ,పోలగాని వెంకటేష్ గౌడ్, జక్కా నాగేశ్వరరావు,ఎర్రబెల్లి గంగాధర్, నరేష్, శంకర్, మహేందర్, సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ప్రతిభ యూత్ ఆర్థిక సహాయం

నాగారం అక్టోబర్ 25 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంగూరి



వెంకటయ్య అనారోగ్యంతో బాధ పడుతూ ఈ నెల 16న మరణించారు.శనివారం నాడు వారి దశదినం సందర్భంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ వారు ఆ కుటుంబానికి పది వేల రూపాయలు క్వింట బియ్యం ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ప్రతిభ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు పేరాల గోపి మాట్లాడుతూ ప్రతిభ యూత్ 20 ఏళ్ళ ప్రయాణంలో ఈటూరు గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు చేశాం. కుటుంబ పెద్దని కోల్పోయిన ఈ కుటుంబానికి భరోసా ఇవ్వటం కోసం ధైర్యం నింపటం కోసం మా యూత్ తరుపున అందరం కలిసి ఈ ఆర్థిక సహాయం చేశామని అన్నారు.
ఏ కుటుంబం ఆపదలో ఉన్న ప్రతిభ యూత్ అండగా ఉంటుందని తెలియజేశారు.ప్రజలని చైతన్యం చేయటం కోసం అనేక రకాల అవగాహనా కార్యక్రమాలు మరియు ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయటంలో యూత్ ముందు ఉంటది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బోడ కళ్యాణ్, ప్రధాన కార్యదర్శి వంగూరి అవిల్లమల్లు నాగారం మండలం పెయింటర్ యూనియన్ అధ్యక్షులు వంగూరి కుమార్ ప్రతిభ యూత్ మాజీ అధ్యక్షులు వంగూరి బాలరాజు,వంగూరి మహేష్,యల సమ్మయ్య,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు దేవి సందీప్,యూత్ సభ్యులు సర్వే యాదగిరి,పేరాల ఉపేందర్,దర్గస్వామి,సురేష్ గ్రామ వాసులు యల పాపయ్య,యాదగిరి,అవిలయ్య పరుశరాములు,ఎల్లయ్య, వెంకన్న కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

## విద్య, వైద్యం రెండు కండ్ల లాంటివి

### ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభలో రాజ్ గోపాల్ రెడ్డి
### తల్లిదండ్రుల తర్వాత గురువే దైవంతో సమానం

నాంపల్లి, అక్టోబర్,25(ప్రజా జ్యోతి):
సెప్టెంబర్ 05 గురుపూజోత్సవ




సందర్భంగా విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యను బోధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శనివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శాసన మండల సభ్యులు నెల్లికంటి సత్యం హాజరయ్యారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రుల తర్వాత గురువే దైవంతో సమానం ,స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు .ప్రతి మనిషికి అన్నింటికంటే ముఖ్యమైనది విద్య మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తి దొంగిలించబడుతుంది. కానీ విద్యతో సముపార్జించిన జ్ఞానం తరగనిది ఎవరు దొంగిలించలేనిది. పిల్ల చదువు మీద ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిన అది తక్కువే నియోజకవర్గంలో 330 పాఠశాలలు ఉంటే వాటిలో 10 వేల మంది స్టూడెంట్స్ లేరు.. సగటును ఒక పాఠశాల 30 నుండి 35 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు.
ప్రభుత్వ పాఠశాల విద్యపై ప్రజలకు నమ్మకం కలగాలి.ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించేలా పనిచేయాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం.పేద ప్రజలకు సర్వీస్ చేయాలంటే ఉపాధ్యాయులు కూడా సహకరించాలి. విద్య, వైద్యం అనేవి రెండు కండ్ల లాంటివి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శర్మ, మండల విద్యాధికారి మల్లికార్జునరావు, నాంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల భవిష్యత్తుకి భరోసా

### మాట నిలబెట్టుకున్న గడ్డం దశరథ గౌడ్

ఆత్మకూరు ఎం, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):
ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్, బిఆర్ఎస్ నాయకుడు గడ్డం దశరథ గౌడ్ తన సొంత డబ్బుతో ఆటో కార్మికుల (డ్రైవర్లు) సంక్షేమం పట్ల తన కృతనిశ్చయాన్ని



మరోసారి చాటుకున్నారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆటో కార్మికుల కోసం 10 లక్షల రూపాయల పోస్టల్ ప్రమాద భీమా పథకం కింద భీమా పత్రాలను పంపిణీ చేశారు.
ఇచ్చిన హామీ ప్రకారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆటో యూనియన్ కు చెందిన 32 మంది కార్మికులకు 10 లక్షల రూపాయల భీమా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు దశరథ, ప్రధాన కార్యదర్శి ఎలగందుల విజయ్, కార్మికులు గడ్డం వెంకన్న, కదిరే ఎల్లస్వామి, గట్టు దశరథ, ఎండి షానూర్, ఎండి జహంగీర్, కానుకుంట్ల మహేష్, సిగ మల్లేష్, వరికుప్పల కిష్టయ్య, జ్ఞానేశ్వర్, శౌరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు గడ్డం దశరథ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, “ఇలాంటి భీమా భరోసా మా కుటుంబాలకు నిజమైన ఆపన్న హస్తం” అని అభిప్రాయపడ్డారు.

## కోదాడ తమ్మరలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

కోదాడ టౌన్, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు శనివారం ఆలయ కమిటీ సభ్యులు





ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండువగ జరిపారు.భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎడమ కాల్వలో వృద్ధురాలి గల్లంతు

మిర్యాలగూడ,అక్టోబర్ 25, ( ప్రజాజ్యోతి ):
ప్రమాదవశాత్తు సాగర్ ఎడమ కాల్వలో వృద్ధురాలు గల్లంతు అయిన సంఘటన శనివారం మిర్యాలగూడ మండలం కూర్యతండాలో జరిగింది.రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ధనావత్ దర్జిన్



(80) అనే వృద్ధురాలు బట్టలు ఉతికేందుకు శనివారం ఎడమ కాల్వ కి వెళ్ళింది. ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో గల్లంతు అయింది. గల్లంతైన దర్జిన్ కోసం బంధువులు వెతికిన ఆచూకీ దొరకలేదు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన జాగృతి నేతలు





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) అక్టోబర్. 25** ఇందల్వాయి మండలంలోని టోల్ ప్లాజా వద్ద జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు జాగృతి నేతలు శనివారం ఘన స్వాగతం పలికారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఇందల వాయి లో బారి వాహనాలతో స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎత్తు తండాలో జగదంబ సేవాలాల్ మహారాజ్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ దీవెనలతో ముందుకు వెళ్లాలన్న ఆశను భగవంతుడు నెరవేరుస్తాడని అనంతరం ఆమె వాహనాలతో జిల్లా కేంద్రానికి తరలి వెళ్ళారు. జై జాగృతి కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పలువురు నినాదాలు చేశారు.

### తెలంగాణ తల్లి విగ్రహం
## ఏర్పాటుకు స్థల పరిశీలన

– జిలా కలెకర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 25. (ప్రజాజ్యోతి)** శనివారం ఐడిఓసి ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాలలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం రూ. 5.80 కోట్లు నిధులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్ అండ్ బి ఈఈ మోహన్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ, సిబ్బంది, సంబంధిత శాఖాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ గోల్డ్ మెడల్ విజేతలను సన్మానించిన జిల్లా కలెక్టర్

– ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 25. (ప్రజాజ్యోతి)** జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కామారెడ్డి జిల్లా క్రీడాకారులను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ు"కామారెడ్డి జిల్లాకు మీరు తెచ్చిన గౌరవం ప్రశంసనీయమైనది. ఇదే ఉత్సాహం, కృషి, పట్టుదలతో ముందుకు సాగి, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలి" అని ఆకాంక్షించారు.అలాగే క్రీడా రంగంలో జిల్లాకు మరిన్ని విజయాలు సాధించేలా తగిన సదుపాయాలు కల్పించడానికి జిల్లా యువజన, క్రీడాశాఖ తరపున ఎంత గానో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి రంగ వేంకటేశ్వర గౌడ్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సెక్రటరి అనిల్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు గాంధారిలో పలు అభివృద్ధి కార్యక్రమాల
## ప్రారంభోత్సవాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రాక

**గాంధారి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల పరిధిలో నేడు ఉదయం 10 గంటల నుండి పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందిరమ్మ మోడల్ హౌస్‌లు, గ్రామ పంచాయతీ భవనాలు, బాలుర%-%బాలికల కోసం నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే మదన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు అని



కాంగ్రెస్ నాయకులు తెలిపారు.మొదటగా ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను ప్రారంభించి, అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలుర, బాలికల మరుగుదొడ్లను ప్రారంభిస్తారు. తరువాత అంగన్వాడీ భవనం శంకుస్థాపన గాంధారి మండల కేంద్రంలో జరగనుంది.తదుపరి గోల్లడి తండా, తిప్పారామ్ గ్రామం, తిప్పారామ్ తండా, కర్కక్ వాడి గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు.ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్, బైక్ ర్యాలీ నిర్వహించిన పోలీస్ కమిషనర్









**నిజామాబాదు రూరల్: అక్టోబర్, 25( ప్రజా జ్యోతి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం 21 అక్టోబర్ 2025 (పోలీసు ఫ్లాగ్ డే) ను పురస్కరి%శీ%చుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాలో సైకిల్, బైక్ ర్యాలీ కార్యక్రమం నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి సైకిల్, బైక్ ర్యాలీ ఉదయం 9:30 గంటలకు పూలాంగ్ చౌరస్తా నుండి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. ప్రారంభించడం జరిగింది. పూలాంగ్ చౌరస్తా నుండి ప్రారంభమై దేవి రోడ్డు చౌరస్తా, కోర్టు చౌరస్తా, గ్లామర్ హోటల్ చౌరస్తా, చెన్నైయ్ షాపింగ్ మాల్ చౌరస్తా, ఆర్.టి.సి బస్టాండ్, ప్రభుత్వ హాస్పటల్, దేవిరోడ్డు చౌరస్తా,గాంధీ చౌక్ చౌరస్తా,నెహ్రూ పార్కు చౌరస్తా వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఎందరో పోలీస్ సిబ్బంది ప్రగతి అంతర్గత భద్రత కాపాడటానికి నక్సలైట్లు, మతపరమైన విభజన శక్తులు, ఇతర సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోంటూ నేరాల అరికట్టడం, మాదక ద్రవ్యాల అణచివేయడానికి, మహిళ భద్రతకు, తమ ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు. వీరి త్యాగాల వల్లనే ఈ రోజు దేశం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా నిజామాబాద్ కమిషనరేటు లో ప్రజల కోసం ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఈ నేల చెరగని ముద్ర వేసిందని అన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకున్న, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా పోలీసు కుటుంబాలను పరమర్శించినట్లు తెలిపారు. మన పోలీసులు ఒకటే కుటుంబం వారు వేసుకున్న యూనిఫాం అందరికీ గర్వకారణమని వారి త్యాగాల వల్ల నేడు మనం గర్వంగా బతుకుతున్నామని కొనియాడారు. ఈ దేశం కోసం, న్యాయం కోసం, ఎప్పటికీ తలవంచకుండా. పక్షపాతం లేకుండా, సేవా చేయడానికి మన హృదయలతో ప్రమాణం చేద్దామని పేర్కొన్నారు. అదే విధంగా ఈ నెల 29 న రక్తదాన శిబిరం ఏర్పాటుచేస్తామని ఇందులో ప్రతీ ఒక్కరు పాల్గొన్నాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్ ) శ్రీ బస్వారెడ్డి, అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) శ్రీ రామ్ చందర్ రావ్, నిజామాబాద్, ట్రాఫిక్ ఎ.సి.పిలు శ్రీ రాజా వెంకట్ రెడ్డి, శ్రీ మస్తాన్ అలీ, సి.ఐలు, రిజర్వు ఇన్స్ పెక్టర్లు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, ఆర్మ్ముడ్ రిజర్వు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది . ఎన్.సి.పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలి

- బిసి రిజర్వేషన్ల అమలు కోసం ప్రజా పోరాటంకు సిద్ధం కావాలి - సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటరియట్ సభ్యులు ప్రభాకర్ పిలుపు
- బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని, బిసి రిజర్వేషన్ల అమలు కోసం ప్రజా పోరాటంకు సిద్ధం కావాలి





**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 25 (ప్రజా జ్యోతి)** సిరికొండ బిసి జేఏసి ఆధ్వర్యంలో అన్ని పార్టీలతో కలిపి శనివారం రౌండ్ టేబుల్ సమావేశం ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్.)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటరియట్ సభ్యులు వి.ప్రభాకర్ మాట్లాడుతూ..బిసి లు అనేక ఏళ్లుగా అనగాదొక్కబాడుతున్నారని, అన్నిటికి దూరం అయ్యారు అన్నారు. అణిచి వేత, అసమానతలు ఉన్నంతకాలం రిజర్వేషన్లు ఉండాలన్నారు. రిజర్వేషన్ల విషయంకూ వచ్చేసరికి మెరిట్ అని అంటున్నారని. కింది కులాలకు సంబంధించిన ప్రతిభ ఉన్నంత అగ్రవారాలకు లేవన్నారు. అన్ని పార్టీలు బిసి ఉద్యమానికి మద్దతిస్తున్నప్పుడు అందరూ బాపనోళ్లే కాని రొయ్యల ముల్లెయాడికి పోయింది అన్నారు. సిరికొండ బిసి జేఏసీ ఐక్యంగా ఉద్యమాలను నడిపించాలని, జిల్లా రాష్ట్ర జేఏసికి ఆదర్శంగా నిలవాలన్నారు. బిసి ఉద్యమాన్ని అన్ని వర్గాల ప్రజలను తో ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.బానిసత్వం వదిలి పోరడుదాం జిల్లా బిసి జేఏసి నాయకులు లోలం. గంగాధర్, ఎండల ప్రదీప్ జిల్లా బిసి జేఏసి నాయకులు లోలం. గంగాధర్, ఎండల ప్రదీప్ ఉమాట్లాడుతు అన్ని పార్టీలో బానిసలుగా ఉన్న బీసీల అంతా ఐక్యమై పోరాట స్వరము వినిపించాలన్నారు. అలా పోరాడిన నాడే మన బీసీ రిజర్వేషన్లు అమలు అమలుచేసుకోగలుగుతామన్నారు. పోరాడనిదే మన బిల్లును పొందలేమని అన్నారు. అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి ఒక ముందడుగు వేసిందన్నారు. బీసీ బిల్లు అనే బాల్ బిజెపి పార్లమెంటు ముందు ఉందన్నారు. పార్లమెంట్లో శాసనం చేసి రాష్ట్రపతి గవర్నర్ చేత ఆమోదింప చేసే బాధ్యత బిజెపి పైన ఉందన్నారు. అందరూ అన్ని వర్గాలం బీసీల ఐక్యంగా ఉండి మన బిల్లు మన సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంకూ మండల జేఏసి నాయకులు నరేష్ అధ్యక్షత వహించాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం. రవి, న్యావనంది మహిపాల్, సీపీఐ(ఎం. ఎల్.) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, బిజెపి జిల్లా నాయకులు సిఎచ్.రామస్వామి, కనగందుల గోపి, ధర్పల్లి బాబురావు, బిజెవైఎం అధ్యక్షుడు మధు, బిఆర్ ఎస్.జిల్లా నాయకులు ఇ. గోపాల్, సురేందర్, ఎంప్లాయిస్ జేఏసి నాయకులు ఎం. నాగరాజు, కె. రాజేశ్వర్, మాజీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎం. బాల్ నర్సయ్య, ఎం. ఆర్. పి. ఎస్ నాయకులు ఎన్. రాజేందర్, ప్రజాసంఘాల నాయకులు బి. గంగారెడ్డి, కాంగ్రెస్ బిసి నాయకులు మండల ఓబిసి అధ్యక్షుడు గ్యామ శోభన్, బిసి జిల్లా నాయకులుకె. గోపి, ఎం.మహిపాల్, ఇ. రమేష్ లు ప్రసంగాంచారు. కార్యక్రమంలో బి. బాబన్న, ఆర్. దామోదర్, కె.బాపూరావ్, గడ్డాల.సురేందర్, యు. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాక్‌లో జరిగిన ప్రమాదంలో ఆలూర్ వాసి మృతి

– అపన్నా హస్తాల కోసం కుటుంబం ఎదురుచూపు



**ఆర్మూర్,అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)** ఆర్మూర్,ఆలూర్ మండలకేంద్రానికి చెందిన కుర్మే బీజ చిన్న రాజేష్,(44) అనే వ్యక్తి ఇరాక్ గల్ఫ్ దేశం లో తను డ్యూటీలో బ్రిడ్జ్ నిర్మాణం వర్క్ లో పనిచేస్తుండగా హఠాత్తుగా బెల్ట్ తెగిపోయి సిమెంట్ స్తంభం ఆయన తలపై పడగా అక్కడనే మృతి చెందాడు అని కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో ఆ కుటుంబం భార్య ముగ్గురు పిల్లలు ఉలిక్కిపడ్డారు.మొన్ననే భార్యా పిల్లలతో మాట్లాడి నేను బాగానే ఉన్నా మీరు బాగుండాలి అని చెప్పిన నాన్న ప్రమాదంలో చనిపోయాడు అంటే నమ్మలేకపోతున్నామని భార్య పిల్లల అర్ధనాదాలతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అల్ముకున్నాయి కుటుంబాన్ని పోషించే యజమాని చనిపోవడంతో ఆకుటుంబం దిక్కులేని స్థితికి వెళ్లిపోయింది అపన్నా హస్తాల కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తుంది దాతలు ఎవరైనా ఉంటే సహాయం చేయాలని కోరుతుంది ఇట్టి శవాన్ని గల్ఫ్ నుండి తేవడానికి ఆలూరు గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ కళ్ళెం భోజరెడ్డి,చోరువ తీసుకొని ప్రయత్నాలు మొదలుపెట్టాడు.ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డిని, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని,కలిసి జరిగిన సంఘటనను వారి దృష్టికి తీసుకెళ్లారు.వారు వెంటనే స్పందించి ఇండియన్ ఎంబసీ కి అలాగే ఇరాక్ ఎంబసీకి గల్ఫ్ లో మృతి చెందిన వ్యక్తి సమాచారంచేరవేశారు.త్వరగా శవాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని భోజ రెడ్డి,కి వారు తెలిపారు.భోజ రెడ్డి, మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఆ కుటుంబానికి సహాయం చేయాలనుకుంటే నన్ను సంప్రదించాలని లేదా డైరెక్ట్ గా ఆ కుటుంబాన్ని కలిసి తోచిన సహాయం అందించాలని ఆ కుటుంబం దీనస్థితిలో ఉంది కనుక ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

### గాలి కుంటు వ్యాధి టీకాలు గౌరారం గ్రామంలో వేయించిన డాక్టర్ గంగ ప్రసాద్





**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్. 25** ఇందల్వాయి మండలం లోని గౌరారం గ్రామం లో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం లో భాగంగా శనివారం పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు ఇవ్వడం జరిగిందని మండల పశు వైద్యాధికారి గంగ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమ%శీ% ను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రోహిత్ రెడ్డి పర్యవేక్షించారు. గ్రామం లో ఉన్న గేదెలు, ఆవులు 3నెలల దాటిన ఆవు గేదె దూడలకు ఉచితంగా టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ 2030వరకు గాలి కుంటు వ్యాధులు లేకుండా చూడాలన్నదే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ వ్యాధి వల్ల పాల దిగుబడి తగ్గుతుందని,రైతులు ఆర్థికంగా నష్ట పోతారని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ గంగా ప్రసాద్, సిబ్బంది రాజు,తిరుపతి,బాల గంగారం,సుజాత,గ్రామస్తులు పాల్గొన్నారు

# వార్తల సేకరణలో ఉద్దండుడు తిరుపతికి సన్మానం



**ఆర్మూర్,అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ రాష్ట్రస్థాయి ఉత్తమ విలేకరిగా ఎంపికై అవార్డు పొందిన సోక్కం తిరుపతి కి నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పార్దేం సంజీవ్ కార్యదర్శి తమ్మే వినోద్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ భవనంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు సంజీవ్ పార్దేమ్ మాట్లాడుతూ సీనియర్ రిపోర్టర్ గా ఉన్న తిరుపతికి ప్రజల సమస్యలతో పాటు అక్రమాలు అవినీతి అక్రమాలపై చక్కటి వార్తలు రాశారన్నారు. రాబోయే రోజుల్లో తన కలంతో మరిన్ని ప్రజలకు ఉపయోగ పడే సమస్యలపై వార్త కథనాలు రాయాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టు అవార్డు నవనాథపురం ప్రెస్ క్లబ్ లో ఇప్పటికి ఇద్దరికి లభించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఎన్నో అవార్డులు అందుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్రస్థాయిలో ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికైనందుకు ప్రెస్ క్లబ్ లోని సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అమృతాల శ్రావణ్, సంయుక్త కార్యదర్శి ముకేష్,,సభ్యులు ,సాత్ పుతే శ్రీనివాస్, సుంకరి గంగమోహన్, గణేష్ గౌడ్, విన్సెంట్,చరణ్ గౌడ్,భారడ్ గణేష్,రాజేందర్, గోజుర్ మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు, ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారి తనిఖీలు





**గాంధారి అక్టోబర్ 25(ప్రజాజ్యోతి)** గాంధారి మండల వ్యవసాయ అధికారి రాజలింగం శనివారం రోజు ఏఈఓలతో కలిసి సర్వపూర్, మతు సంగం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం, కొలతల పద్ధతులను తెలుసుకున్నారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా వ్యవస్థపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.అలాగే మండల కేంద్రంలో ఉన్న ఎరువుల దుకాణాలను సందర్శించి, యూరియా నిల్వలు, విక్రయ ధరలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరగాలని, ఎటువంటి నిల్వల లోపం లేకుండా చూడాలని దుకాణ యజమానులకు ఆదేశాలు ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించడం వల్ల రైతుల ప్రయోజనాలు కాపాడబడతాయని రాజలింగం పేర్కొన్నారు.





# పోలీస్ అమర వీరుల త్యాగాలు వృధా కావు

– జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు





మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 25 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎప్పటికీ వృధా కావు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, సేవా కార్యక్రమాల్లో కూడా ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో, ఆర్మ్డ్ రిజర్వ్ మరియు స్థానిక పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ రక్తనిధి సహకా రంతో, జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడింది. పోలీస్ అధికారులు, సిబ్బంది, మరియు యువత స్ఫూర్తిదాయకంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , రక్తదానం చేసిన సిబ్బందిని వ్యక్తిగతంగా కలుసుకుని అభినందించారు. అలాగే వారికి పండ్లు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మనం ప్రాణాలను కాపాడగలం. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు ముందుకు రావాలి. పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలి అని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ , మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ , ఏఆర్ డీఎస్పీ రంగ నాయక్ , సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి , ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్ రెడ్డి , మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ , ఆర్ఐలు శైలేందర్ , రామకృష్ణ , ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, నిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, రెడ్ క్రాస్ సభ్యులు మరియు స్థానిక యువత పాల్గొన్నారు.

## పరేడ్ సిబ్బంది ఫిట్‌నెస్ టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుంది

– అదనపు ఎస్పీ మహేందర్









మెదక్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 25: జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహణ %-% అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సమీక్ష మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హాజరై సమీక్ష నిర్వహించారు. అదనపు ఎస్పీ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రస్ కోడ్, మరియు విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని సమీక్షించారు. అదనపు ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడు తూ పరేడ్ సిబ్బంది ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద మరియు వినయంతో వ్యవహరించీ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి అని సూచించారు.నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ పరేడ్ లో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మరియు ఏఆర్ .డియస్పి రంగా నాయక్ మరియు సీసీఎస్ ఇన్స్పెక్టర్ . కృష్ణ మూర్తి ఆర్ఐ శైలందర్ మరియు ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చొద్దు

– జిల్లా వ్యవసాయాధికారి స్వరూప రాణి



చిన్నకోదూరు, అక్టోబర్25,(ప్రజా జ్యోతి): పంటలు కోతకోసిన అనంతరం కొయ్యలను కాల్చొద్దని జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి రైతులకు సూచించారు. చౌడారం గ్రామంలో క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంగా రైతులతో మాట్లాడారు. కొయ్యల కాల్చివేత వల్ల భూసారం తగ్గి పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందన్నారు. వర్షాలు పడుతున్న పరిస్థితుల దృష్ట్యా వరి చేలలో చీడపీడలు, రోగాల నివారణకు వరి మడులలో కాలువలు తీసి నీటి నిల్వ లేకుండా బయటకి పంపాలన్నారు. పాల దశలో ఉన్న వరికి కంకినల్లి ఆశించే అవకాశాలు ఉ న్నందున స్పైరోమెసిఫెన్ ఒక మి.లీ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పత్తి రైతులు పంటను అమ్ముకునేందుకు కాపాస్ కిసాన్ యాప్ లో వివరాలు నమోదు చేసి స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. కోసిన వరి ధాన్యం పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.ఆమె వెంట మండల వ్యవసాయాధికారి జయంత్ కుమార్, ఏఈఓ జమీల్ అహ్మద్, రైతులున్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా గ్రామాల పర్యటనలు

– పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్



సిద్దిపేట, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి) : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గ్రామాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 27,28 తేదీలలో రెండు రోజులు జరుగనుందని పోలీస్ కమిషనర్ ఎస్. యం. విజయ్ కుమార్, ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు గ్రామాల్లో ప్రజలను కలుసుకుని, స్థానిక సమస్యలను తెలుసుకుంటారు. ప్రజలు తమ గ్రామంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలియజేయాలని ఆయన సూచించారు. స్థానిక స్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలు ఉన్నచోట వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారని, ఇతర శాఖలకు సంబంధించిన అంశాలను సంబంధిత విభాగాలకు పంపించనున్నామని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ గ్రామ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

# నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



నంగునూరు అక్టోబర్ 25ప్రజా జ్యోతి నేత్ర దానం కొరకై ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావడం ద్వారా అంధత్వాన్ని నివారించ వచ్చునని అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంక్షాపూర్ గ్రామస్తులకు శనివారం ఆధ్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకూ పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్, మాధవి కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలతో పాటు మందులు అందించారు. కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని సిద్దిపేటలోని ఆధ్య ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ నేత్ర దానంపై అపోహల వల్ల నేత్ర దానం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పారు. పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదని, మరణించిన అయిదు గంటల లోపు మరణించిన వారి నేత్రాలను సేకరించి భద్రపరిస్తే మరో ఇద్దరు అంధులకు చూపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆధ్య కంటి ఆసుపత్రి వారు పేద ప్రజలకు తమ వైద్య సహాయాన్ని అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్ మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని అవయవాల కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవని చెప్పారు. కళ్ళను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఎదురైనప్పుడు వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు. కళ్ళను చల్లని నీటితో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. మెత్తటి పొడి వస్త్రంతో నెమ్మదిగా తుడుచుకోవాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు కంటి అద్దాలను గాని, హెల్మెట్ గాని తప్పకుండా ధరించి దుమ్ము, ధూళి నుండి కళ్లను కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కంటి వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయుడు ఒగులం రాజిరెడ్డి, నారాయణరెడ్డి, ఇతర ఉ పాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల సన్నాహక పనుల్లో వేగం పెంచాలి

– సీఈఓ సుదర్శన్ రెడ్డి సూచన



సిద్దిపేట, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి) :ఎన్నికల సన్నాహక పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల సన్నాహక పనుల పురోగతిని సమీక్షించి పలు సూచనలు చేశారు. సీఈఓ మాట్లాడుతూ, జిల్లాల వారీగా హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఓటర్ నమోదు దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 2002 ఎలక్టోరల్ డేటాను 2015 ఎలక్టోరల్ మ్యాపింగ్‌తో సరిపోల్చి సరిచూడాలని సూచిస్తూ, ఈ ప్రక్రియ ద్వారా డేటా నాణ్యతను మెరుగుపరచవచ్చని తెలిపారు. బిఎల్ఓ మొబైల్ యాప్ వినియోగం ద్వారా ఓటర్ల వివరాలు సేకరించడం, ధృవీకరించడం, ఫోటోలు అప్లోడ్ చేయడం సులభమవుతుందని చెప్పారు. ఇది బిఎల్ఓల పనిని సులభతరం చేస్తుందని, పొరపాట్లు తగ్గి డేటా ఖచ్చితత్వం పెరుగుతుందని వివరించారు.కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసిన యువ ఓటర్లను నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఓటర్ల వివరాలను క్యాటగిరీలు గా వర్గీకరించి, 2002 జాబితాతో సరిపోల్చి అప్డేట్ చేయాలని తెలిపారు.బిఎల్ఓ మొబైల్ యాప్ వినియోగంపై ప్రతి ఇద్దరు పోలింగ్ సూపర్వైజర్లకు వారాంతం పాటు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల జాబితాలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమగ్రంగా పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి పాల్గొని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు బిఎల్ఓ యాప్ ద్వారా క్యాటగిరీ-ఏ ఓటర్ల వివరాలను సరిచూసి సీడీలతో మ్యాపింగ్ చేస్తున్నామని తెలిపారు. ప్రతి రెండు పోలింగ్ కేంద్రాలకో సూపర్వైజర్‌కు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

– టిపీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్



సిద్దిపేట, అక్టోబర్ 25,(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల నుండి అభ్యర్థులను రంగంలోకి దించనున్నట్లు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర రవికుమార్ ప్రకటించారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలతో పాటు టిపీఆర్పీ నాలుగవ స్తంభంగా ఎదుగుతోందని తెలిపారు. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం ఈ పార్టీ అండగా నిలుస్తుందని చెప్పారు.రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకుని, వారికి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా నిలిచేందుకు టిపీఆర్పీ కట్టుబడి ఉందని రవికుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్ మెదక్ జిల్లా అధ్యక్షుడు దాసరి శ్యామ్‌రావు, అలాగే కూనప రెడ్డి, హరిప్రసాద్, గడ్డం బాబన్న, భోగి బాబు, గుడిసె ప్రభు, కిన్నర కనకయ్య, పి. బాబురావు, ఎం. స్వామి, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ప్రయోజనాలను విడుదల చేయాలి



సిద్దిపేట అర్బన్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) రిటైరైన ఉద్యోగులకు రావలసిన రిటైర్మెంట్ ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్(ఎస్జీపీఏటీ) జిల్లా అధ్యక్షుడు జిల్లా నరసింహులు, ప్రధాన కార్యదర్శి బోరెడ్డి మధుసూదన్ రెడ్డి లు డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్జీపీఏటీ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు కాలేక పెన్షనర్లు ఆవేదనకు గురై అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారన్నారు వీరిలో కొంత మంది రిటైర్డ్ ఉ ద్యోగులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని వారికి రావాల్సిన బకాయలు చెల్లించేలా కృషి చేయాలని జిల్లా కమిటీ తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రం సమర్పించాలని జిల్లా కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సత్తయ్య, నారాయణరెడ్డి బన్సీలాల్, అన్నమరెడ్డి, శ్రీనివాస్, పరశు రాములు, ఇంద్రసేనారెడ్డి, కొండయ్యలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి





రాయికోడ్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని రాయికోడ్ ఎక్స్ రోడ్ లోని జ్ఞాన జ్యోతి విద్యాలయంలో శనివారం ఎస్సై చైతన్య కిరణ్ సైబర్ నేరాల విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు ఎక్కువగా మొబైల్ ఫోన్ల ద్వారానే రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. సాంకేతికను ఆసరా చేసుకొని అక్రమార్కులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ఆన్లైన్ ఆపర్లని, ఏపీకే ఫైల్స్ లాంటి అనుమానస్పద నకిలీ లింక్స్ ఓపెన్ చేయొద్దు అన్నారు. బలమైన పాస్వర్డ్లను ఉపయోగించి, సాఫ్ట్వేర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం


– దళారులను నమ్మి మోసపోవద్దు – పిఎసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి



మిడిదొడ్డి, అక్టోబర్ 25, ( ప్రజా జ్యోతి) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పి.ఎ.సి.ఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి సూచించారు. శనివారం మిడిదొడ్డి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రైతులతో, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, మద్దతు ధరకు పంటలను కొనుగోలు చేసే విధంగా సదుపాయాలు కల్పించిందన్నారు. రైతులు తమ కష్టానికి సరైన విలువ లభించేందుకు దళారులను నమ్మి నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే పంటలను అమ్మాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం పి.ఎ.సి.ఎస్ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రాజు, ఏ పి ఎం లక్ష్మీనర్సమ్మ, భాను, భగవాన్, రాజు, పి ఎ సి ఎస్ డైరెక్టర్ లు రవి, నాగులు, నాయకులు తోట అంజిరెడ్డి, బాపురెడ్డి, కిష్టయ్య, మల్లేశం, సత్యనారాయణ, బైరయ్య, బాలరాజు, హైమద్, మల్లేశం, స్వామి, వెంకటయ్య, మార్క్‌ఫెడ్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుని అరెస్ట్ జైలుకు తరలింపు: కల్హేర్ ఎస్ఐ నారాయణ

కల్హే ర్. 25. అక్టోబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పోలీస్ స్టేషన్లో నమోదైన పోక్సో కేసు గత రెండు నెలల క్రితం నిందితుడైన కస్ప సంతోష్ తండ్రి పోచయ్య , వయసు 24 నివాసం: రాపర్తి గ్రామం అయిన వ్యక్తి వయసు. మైనర్ అమ్మాయి నీ తీసుకొని పోతే కల్హే ర్ పీస్ లో కిడ్నాప్ అందుకే పోక్సో కేసు నమోదు అయినది, ఈ రోజు నిందితుడిని అరెస్ట్ చేయడం జరిగింది. కోర్టు జైలు కు పంపించడం జరిగింది. తరచుగా యువకులు ఆవేశంలో తెలిసి తెలియకో సినిమాల ప్రభావం వలన లేక మాధ్యవీక ప్రభావములను యువత చెడు మార్గం అనుసరిస్తుందని వారి యొక్క తల్లిదండ్రులు వారిపై ఒక చూపు ఉండేటట్లు చూడగలరని తల్లిదండ్రులకు విజ్ఞప్తి ద్వారా పోలీసులు తెలియజేస్తున్నారు ఈ కాలంలో యువత చిన్న పెద్ద తేడా లేకుండా మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళడం , గల్లీబొల్లి మాయ మాటలు చెప్పి వెంట పడటం తర్వాత ఎత్తుకెళ్లడం చేస్తున్నారు,ఎవరైనా మైనర్ అమ్మాయి జోలికి వెళ్ళినా, ఎక్కడికన్నా తీసుకెళ్లినా, తీసుకెళ్లేందకు ఎవరైనా సహకరించినా పోక్సో చట్టం తో జీవితాంతం జైల్ లో గడపాల్సిన అవసరం ఉంటుందని ,యువత ఇలాంటి జోలికి వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని కోరుతున్నాం.



# బిజెపి పాలనతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది...

### ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య







**బాలాపూర్, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** బిజెపి పాలనతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ లింగని జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కిచెన్ గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు చోరీ వ్యతిరేక కార్యక్రమానికి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి కరోనా వైరస్ కంటే ప్రమాదకరమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్నారు. ఓటర్ జాబితాలో ఉన్న ఓట్లను తొలగించి పలు రాష్ట్రాల నుంచి జనాలని తీసుకొచ్చి ఎన్నికలు నిర్వహించే రాష్ట్రాలలో దొంగ ఓట్లను చేర్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం మొత్తం బిజెపి కనుసన్నల్లో పనిచేస్తోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భావనతో నాలుగు నెలల్లోనే ఒక కోటి నకిలీ ఓట్ల జాబితా సిద్ధం చేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కిందన్నారు. దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నకిలీ ఓటింగ్ జరిగిందని లేకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యే వారన్నారు. రాహుల్ గాంధీ తలపెట్టిన ఓటు చోరీ పోరాటానికి ప్రజలందరూ మద్దతుగా ఓటుచోరీ వ్యతిరేక సంతకాల సేకరణ ఉద్యమ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ చైర్మన్ క్యారగారి శ్రీధర్, సీనియర్ నాయకులు నిరుడు శ్రీరాములు, కప్పటి ఆంజనేయులు, ఎర్ర సురేందర్, బోర్ర రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పాలనతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది...

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయానికి మిరియాల రాఘవరావు పిలుపు





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో యూసుఫ్‌గూడా మరియు ఎర్రగడ్డ వెజిటబుల్ మార్కెట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి వివేక్ వద్ధతా, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిరియాల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మిరియాల రాఘవరావు, స్థానిక కాలనీవాసులు, వెజిటబుల్ మార్కెట్ వ్యాపారవేత్తలు, ప్రజలను ఉద్దేశిస్తూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి విశేష మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ, "నవీన్ యాదవ్ యువ నాయకుడు ప్రజలతో మమేకమై పనిచేస్తూ, జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఐకమత్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని మరొకసారి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలి" అని పేర్కొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ మరియు వివేక్ గార్లు కూడా సభలో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలను వివరిస్తూ, నవీన్ యాదవ్ గారిని గెలిపించడం ద్వారా ప్రజల భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గాలి అనిల్, విష్ణుమూర్తి, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కృష్ణ, యాదయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానం ఉన్న ప్రజలు భారీగా పాల్గొన్నారు. ప్రాంత ప్రజలు ఉత్సాహంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపు శుభసూచక వాతావరణాన్ని సృష్టించారు అని అన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయం లోసామూహిక సుదర్శన నర్సింహా హోమం

- సామూహిక సుదర్శన నర్సింహా హోమం కోసం ఏర్పాటు చేసిన హోమ గుండాలు
- కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక అలంకరణతో వెంకటేశ్వర స్వామి





**కంటోన్మెంట్, అక్టోబర్, 25 (ప్రజాజ్యోతి):** సామూహిక సుదర్శన నరసింహ హోమం అనేది విష్ణువు యొక్క సుదర్శన చక్రం మరియు నరసింహ దేవుని ఆశీర్వాదాలను పొందడానికి నిర్వహించే ఒక పవిత్రమైన యాగం. ఈ హోమం వల్ల ఐశ్వర్యం, శ్రేయస్సు, రక్షణ లభిస్తాయి, దుష్ట శక్తులను తొలగించి కోరికలు నెరవేరుతాయని నమ్మకం. ఇది శత్రువులపై విజయం సాధించడానికి, దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. ఈ క్రమం లో ఆదివారం ఉదయం బోయినపల్లి న్యూ సిటీ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకుడు పవన్ స్వామి అద్వర్యంలో పెద్ద ఎత్తున సామూహిక సుదర్శన నర్సింహా హోమం జరుగనున్నది. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలో పది హోమ గుండాలను ఏర్పాటు చేసారు. ఈ సామూహిక సుదర్శన నర్సింహా హోమంలో సుమారు వంద జంటలకు పైగా ఫల్గుణి పూజలు నిర్వహించనున్నారు, ఉదయం ఎనిమిది గంటల నుండి వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ హోమం చేపట్టనున్నారు. ముందుగా స్వామివారిని ఉత్తర ద్వారం ఎదురుగాఆలయ వీధిలో భక్తులు సందర్శించేలా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. అగ్ని ప్రతిష్ట చేసి మూల మంత్ర హోమం, సుదర్శన శతకం, మాల మంత్ర ప్రత్యేక పూజలు, హోమం ప్రారంభం అవుతాయని హోమం నిర్వహించి పూర్ణాహుతి, ఆశీర్వచనంతో సుదర్శన హోమం పరిపూర్ణమౌతుంది ఆలయ అర్చకుడు వెల్లడించారు, ఈ హోమంలో పాల్గొనాలి అనుకునే భక్తులు ఆలయంలో మూడువేల రూపాయలను చెల్లించి రసీదు పొందగలరని సంప్రదాయ వస్త్రాలతో ఉదయం ఆలయానికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ఇక్కడా ఈ సామూహిక సుదర్శన నర్సింహా హోమం నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకుడు పవన స్వామి తెలిపారు, ఈ నేపథ్యంలో ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనము ఇవ్వనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హోమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆదివారం తెల్లావురి జామున అభిషేకం, దీపారాధన, అలంకరణ, మహా హారతులు అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. హోమం అనేది హిందూ సంప్రదాయంలో ఒక పవిత్రమైన అగ్ని ఆచారం, కార్తీక మాసంలో సుదర్శన నర్సింహా హోమంలో చేసే భక్తుల కోరికలు తీరుతాయి ఐశ్వర్యం, శ్రేయస్సు, కోరికలు నెరవేరడం, దీర్ఘకాలిక సమస్యల నుండి ఉపశమనం, శత్రువుల పైన విజయం సాధిస్తారు, వారి కుటుంబం సంతోషంగా ఉంటుంది మనసు ప్రశాంతగా ఉంటుంది. అని ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి తెలిపారు. మనలోని హానికరమైన, విషపూరితమైన శక్తులను శుద్ధి చేయడంలో సహాయపడుతుంది, హిందూ ఆచారాల రంగంలో, సుదర్శన హోమం ఒక శక్తివంతమైన మరియు గౌరవనీయమైన ఆచారంగా నిలుస్తుంది. ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వెలుగులోకి తెస్తుంది అని ఆలయ అర్చకుడు దీపక్ స్వామి అన్నారు.

# శ్యామలాదేవి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామలాదేవి పదవీ విరమణ అభినందన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబాల కార్యక్రమంలో శ్యామలాదేవి 36 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఆమె చేసిన కృషిని కొనియాడుతూ సాయిబాబా ఆమెను ఘనంగాసన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులందరూ సాయిబాబా గని సన్మానించి ఆయనకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి, రాంభూపాల్ రెడ్డి మాణిక్యం, జె.శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ, సయ్యద్, టి యు పి ఎస్ అధ్యక్షులు రామచందర్ ప్రధాన కార్యదర్శి మన్యంకొండ, శివ శంకర చారి, ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, మండలంలోని క్రియాశీల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి - మిద్దెల మల్లారెడ్డి





**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అక్రమ నిర్మాణదారుడునీ పట్టించుకోని జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారులు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని బిక్షపతి నగర్ లో హై టెన్షన్ వైర్ల కింద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. ఇది ప్రభుత్వ భూమి అని తెలుస్తుంది ఇంత భారీ ఎత్తున ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అక్రమ నిర్మాణదారుడు కనీసం అటువైపు తొంగి చూడని అధికారులు హై టెన్షన్ వైర్ల కింద బారి ఎత్తున నిర్మాణం చేపడుతున్నారు ఇట్టి నిర్మాణానికి పనికొరకు అమాయక కూలీలు తెలియక వస్తున్నారు ఇట్టి హై టెన్షన్ వైర్లకు చాలా ఎలక్ట్రికల్ పవర్ ఉంటుంది దాదాపు 7 8 మీటర్ల దూరం నుండి వాటి ప్రభావం చూపుతుంటాయి అయితే ఇట్టి వైర్ల కిందనే నిర్మాణం చేపడుతున్నారు ఇట్టి నిర్మాణానికి పైన ఉన్న హై టెన్షన్ వైర్లకు దూరం చాలా తక్కువ అసలు హై టెన్షన్ వైర్ల కింద నిర్మాణాలు చేపట్టకూడదు అని నిబంధనలు ఉన్నప్పటికీ ఇట్టి నిర్మాణదారులు ఏలాంటి అనుమతులు తీసుకోకుండా అధికారులను మరియు ఫిర్యాదుదారులను మభ్యపెట్టి భారీ ఎత్తున నిర్మాణాన్ని చేపడుతున్నాడు కావున అధికారులు పరిశీలించి వెంటనే ఇట్టి అక్రమ నిర్మాణాన్ని తొలగించి ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ప్రమాదాన్ని పసిగట్టి ప్రమాదం జరగకుండా చూసిన నాడే మనము నిజమైన ప్రజాసేవకులము అని గుర్తిస్తారు ప్రజలు కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి ఇట్టి అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్న యజమాని పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బహదూర్ పల్లి 14వ వార్డులో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### - నూతన బోరు మోటర్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) :** బహదూర్ పల్లి 14 వ వార్డు ఎస్సీ బస్తీలో చాలా రోజుల నుండి నీటి సమస్య ఎదురవుతుండడంతో గత వారం క్రితం నియోజకవర్గ అధ్యక్షులు కోలన్ హనుమంత్ రెడ్డి బస్తీ వాసుల సంప్రదించగా అతి త్వరలోనే వాటర్ సమస్య తీరుస్తానని అందరు ముందు హామీ ఇచ్చిన పెద్దలు హనుమంత రెడ్డి . వారి సారథ్యంలో ఈరోజు నూతన బోరు మోటర్ మోటర్ బిగించడం జరిగింది, బోరు మోటర్ ప్రారంభించిన అంబేద్కర్ సంఘం నాయకులు, మంచినీటి సమస్యను తీర్చినటువంటి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హనుమంత్ రెడ్డి మరియు గ్రామ మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికి పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు, జై కాంగ్రెస్ జై కోలన్ హనుమంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో 14వ వార్డు అధ్యక్షులు దుద్దు రాహుల్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గుద్దు నర్సింగరావు, బండ మహేందర్, కొమ్ము బిక్షపతి, బైండ్ల ఈశ్వర్, బండ వెంకటయ్య, దుద్దు లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు

# గత టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేసింది"

### - దళిత సంక్షేమ సంఘం జాతీయ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) :** గత టిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేసింది ప్రజా ప్రభుత్వంలో దళితుల గౌరవం పెంచండిదళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ భుదాలఅమర్ బాబు విజ్ఞప్తి సూరారం అంబేద్కర్ భవన్లో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులను పూర్తిగా మోసం చేసిందని ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ నిధులు కేటాయించకుండా దళిత బంధు పెట్టి దళితుల వద్ద డబ్బులు లాగి దళిత బందును దుర్వినియోగం చేసినారని గుర్తు చేశారు కాంగ్రెస్ ఇందిరమ్మ దళితుల ఆరాధ్య దైవం అని రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో దళితుల కార్పొరేషన్కు నిధులు ఇచ్చి దళితులకు వడ్డీలేని రుణాలను అందించి ఉపాధి కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహారావు దళిత సంక్షేమ సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం ఇచ్చారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంటెస్ట్ ఎమ్మెల్యే బి సంజీవ రావు దళిత సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులు బి ఆనంద్ బాబు ఆర్ శ్రీను సిహెచ్ గోపి శ్రీను నాయక్ దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ వినతి పత్రం ఇచ్చారు

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై నిరంతరం తనిఖీ చెయ్యండి

### రవాణా కార్యాలయం అధికారికి సిపిఐ వినతి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) :** కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదం చాలా బాధాకరమని దానికి గల కారణం ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యల నిర్లక్ష్య వైఖరి కాబట్టి వెంటనే అలాంటి ట్రావెల్స్ మన పరిధిలో ఉంటే చట్ట పరమైన చర్యలు తీసుకోవల్ని నేడు సిపిఐ ఆధ్వర్యంలో సుచిత్రలో గల ఆర్టిఏ కార్యాలయంలో అధికారి రఘునందన్ గౌడ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూల్ సంఘటన చాలా బాధాకరమని,ఆ ప్రమాదం సంఘటనతోనైనా అధికారులు ప్రైవేట్ ట్రావెల్స్ చేసే మోసలను గ్రహించి మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా ఇక్కడి ట్రావెల్స్ యాజమాన్యలను పిలిపించి తగు సూచనలు చెయ్యాలని, ఎవ్వరు కూడా నకిలీ రిజిస్ట్రేషన్ లేకుండా నకిలీ లైసెన్స్ గల డ్రైవర్లను పెట్టకుండా,ఇతర రాష్ట్రాల పెర్మిషన్ తో ఇక్కడ నడపకుండా చెయ్యాలని కోరారు. రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ పై నిఘా ఉంచి అవకతవకలు లేకుండా చూస్తామని దానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండలం కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శి హరినాథ్,నాయకులు కిష్టయ్య,గోపి లు పాల్గొన్నారు.

# ఎల్.బి.నగర్ డిసిపి అనురాధను మర్యాదపూర్వకంగా కలుసుకున్న దార్ల.శ్రీనివాస్




**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** సీనియర్ జర్నలిస్ట్,ప్రజాజ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ ఎల్బీనగర్ జోన్ డీసీపీగా ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.అనురాధను శనివారం ఎల్బీనగర్‌లోని డీసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం ఆమెకు ప్రజాజ్యోతి దినపత్రికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి బి. అనురాధ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి పత్రికలు కృషి చేయాలన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్న నేరాలను కట్టడి చేసేందుకు పోలీసులకు సహకరిస్తూ పత్రికలు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక సంచలన వార్త కథనాలను అందిస్తూ ముందుకు దూసుకు వెళ్తుంది అన్నారు.

# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ




**షాబాద్ అక్టోబర్ 25(ప్రజాజ్యోతి) :** షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల మన్మర్రిలో చదువుకునే విద్యార్థులకు,ద బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్సిల్లు, ఎరాజర్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... సోమవారం నుండి ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభం కానున్న సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ పరీక్షల సందర్భంగా ద బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని,విద్యార్థుల చదువు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో విద్యార్థులలో చదువు పట్ల,మరియు పాఠశాల పట్ల ఆసక్తిని పెంపొందించుటకు గాను ప్రభుత్వ బడులను బలోపేతం చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. దాతలు అందించిన సామాగ్రిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపి దాతలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటమ్మ,మాజీ ఎస్ఎంసి చైర్మన్ వెంకటేష్,విద్యార్థుల తల్లిదండ్రులు అంతారం నర్సింలు,గౌండ్ల సురేష్, శాగంటి అర్జునయ్య, శంకరయ్య,యాదమ్మ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది... - బాల్ నింగిని జంగయ్య



**బాలాపూర్ అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఇందిరమ్మ కమిటీ చైర్మన్ బాల్ లింగని జంగయ్య అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు రెండు విడత ఇందిరమ్మ పథకంలో బాలాపూర్ కు చెందిన పెద్దింటి కవితకు మంజూరైనా ఇంటి నిర్మాణానికి ఆయన శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే నెరవేరింది తప్ప గత ప్రభుత్వం పట్టించుకున్న పాపను పోలేదన్నారు. ప్రజల ఆర్థిక బలోపితమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు క్యారగారి శ్రీధర్ ,నిరుడు శ్రీరాములు,15 వ డివిజన్ ఆఫీసర్ రమేష్ కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హోప్ ఫౌండేషన్ సేవలు భేష్

### - ఎస్‌బిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి) :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పధంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి అన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 155వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ... కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. భారీ వర్షంతో తడుస్తూనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను విజయ లక్ష్మి అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా పాలభి షేకం



జగిత్యాల అర్బన్ ,అక్టోబర్25, ప్రజాజ్యోతి.

జగిత్యాల పట్టణము నిజామాబాద్ రోడ్ లో చింతకుంట కరువు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 అక్టోబర్25 కార్తీక మాసం, శుక్ల పక్షం, శనివారం నాగుల చ వితిప ర్వదిన ంపుర స ్కరించుకొని దేవాలయం లో గల నాగేంద్రుని విగ్రహానికి భక్తుల స్వహస్థలచే ప్రత్యేక పూజలు,పాలాభిషేకంలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, స్వరూప, లక్ష్మి , లత, వాణి, మాధవి, గంగమ్మ, అర్చకులు శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద వృద్ధ దంపతులు వంటా వార్పు..

తమ ఇంటికి వెళ్లే రహదారి ని కబ్జా చేశారని నిరసన..

జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్25,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవపేట గ్రామానికి చెందిన కొర్రి పోచయ్య, పెద్దలక్ష్మి వృద్ధ దంపతులు తమ ఇంటికి వెళ్లే రోడ్డును కొందరు కబ్జా చేశారని ,గత రెండేళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం



లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ,జగిత్యాల కలెక్టరేట్ వద్ద వంట వార్పు చేశారు. హైదరాబాద్ ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినట్లు వృద్ధ దంపతులు తెలిపారు.సీఎం ఫోన్ చేసి చెబితేనే సమస్య పరిష్కరిస్తామని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద వంటా వార్పుతో వృద్ధ దంపతులు నిరసన తెలిపారు.

## నేరం చేస్తే, శిక్ష తప్పదు..

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్25,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లాలో ఈ సంవత్సర కాలం లో 83 కేసుల్లో 92 మందికి జైలు శిక్షలు, జరిమానాలు న్యాయస్థానాలలో విధింప పడ్డాయని,నేర నియంత్రణలో ,న్యాయ నిరూపణలో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు...2025 సంవత్సరం




(జనవరి నుండి అక్టోబర్ వరకు) కాలంలోజిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించగా, న్యాయస్థానాల్లో 83 కేసుల్లో తీర్పులు వెలువడగా,వాటిలో 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు మరియు జరిమానాలు విధించబడ్డాయని, హత్య కేసు లో 20 మంది నిందితులకు జీవిత జీవిత ఖైదుపడగా,20సంవత్స రాల జైలు శిక్ష 05 మంది నిందితులు పడిందని, నేరం చేస్తే శిక్ష తప్పదని ఈసందర్భంగా ఎస్పీ తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

- జగిత్యాల సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ధర్మపురి పోలీసుల సంయుక్త దాడి
- అదుపులోకి ఐదుగురు వ్యక్తులు
- రూ.లక్షా 16 వేలు నగదు 5 సెల్ ఫోన్ లు స్వాధీనం

జగిత్యాల ప్రతినిధి,అక్టోబర్ 25,ప్రజాజ్యోతి:

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామ శివారులో పేకాట



ఆడుతున్న స్థావరంపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ధర్మపురి పోలీసుల సంయుక్తంగా దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని ,వారి నుండి రూ.లక్షా 16 వేలు నగదు 5 సెల్ ఫోన్ లు స్వాధీనపరుచుకున్నారు.ఆడిన వారిపై కేసు నమోదు చేసినట్లుగా, జూదం ఆడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## ప్లాస్టిక్ బ్యాగ్ లు నివారించినప్పుడే అనారోగ్యం నుంచి దూరం అవుతాం

--ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక ప్రమాదమే

--ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, అక్టోబర్ 25,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం లో పరిశుభ్రత అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్న తరుణంలో ప్లాస్టిక్ బ్యాగులు నివారించకుంటే అనారోగ్యం తప్పదని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక ప్రమాదమే నని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఆపి రోటరీ క్లబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ పరిశుభ్రతలో ప్రధాన పాత్రధారు లైన సుమారు 300 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శనివారం ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్యాలయం,ఎల్ విఆర్ షాపింగ్ మాల్, ప్రధాన వ్యాపారం కూడలి టవర్, అంగడి బజార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో జనపనార బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్, పాల్గొని ఈ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రొటేరియన్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ఆపి అంతర్జాతీయ సంస్థ రోటరీ క్లబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్య కార్మికులకు జనపనార బ్యాగులు పంపిణీ చేసి, వారి ద్వారా పట్టణ పరిశుభ్రత పట్ల ప్లాస్టిక్ బ్యాగుల నివారణ కోసం ప్రజలకు ఒక సందేశం ఇవ్వాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలను పట్టణంలో చేపడుతున్న ఆపి, రోటరీ క్లబ్, స్వచ్ఛంద సంస్థలు ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణం, సత్య హరిశ్చంద్ర స్మశాన వాటిక, ప్రధాన వ్యాపార కూడలి టవర్ లాంటి ప్రాంతాల కూడళ్లు ఆధునికరించడంలో తమ వంతుగా భాగస్వామ్యం అయ్యామని వివరించారు.పట్టణంలో ప్రతి వార్డును ప్రధాన రోడ్లను ఆధునికరించడంలో అభివృద్ధి పరచడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న సందర్భంలో ప్రభుత్వానికి తోడుగా సచ్ఛేంద్ర సంస్థలు సహకరించడం ఎంతో అవసరమని అన్నారు ఈ నేపథ్యంలోనే ఆపి, రోటరీ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు పారిశుధ్యం ప్లాస్టిక్ రహిత సమాజం కార్యక్రమంలో భాగస్వాములతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు అలాగే మున్సిపల్ అధికారులు పరిశుద్ధ కార్మికులు ప్లాస్టిక్ నివారించడంలో పట్టిన ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారం రోజులపాటుగా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయినప్పటికీ





ప్లాస్టిక్ బ్యాగులను వాడడం ఆపకపోతే చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ప్లాస్టిక్ వల్ల ఏ ఒక్కరికి క్యాన్సర్ వచ్చినా కనీసం ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడుతుందని, అదే నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను నివారించినప్పుడు ఎలాంటి అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతామని స్పష్టం చేశారు. అలాగే పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగానే మంజూరు చేయడం జరిగిందని, ఇందుకుగాను ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, పాటు రోటరీ క్లబ్ అధ్యక్షుడు చారి, పూర్వ అధ్యక్షుడు టీవీ సూర్యం, సభ్యులు కాశీరావు తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొడ్ల జగదీష్,శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి,మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించాలి

కొనుగోళ్లు, తేమ శాతం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలి

జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ – 25( ప్రజాజ్యోతి)

కొనుగోలు కేంద్రాలను రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని తేమ శాతం ఆధారంగా, నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్ ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి పెద్దూర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె క్షేత్ర స్థాయిలో సందర్శించి, కేంద్రంలో రైతుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 17 శాతం తేమ రాగానే ఆలస్యం చేయకుండా కొనుగోళ్ళు ప్రారంభించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా అవస రమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను తప్పకుండా సందర్శించి, రైతులకు వచ్చే సందేహాలను నివృత్తి చేస్తూ, అన్ని అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్రంలోని రిజిస్టర్ లను పరిశీలించి, వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీ లో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహిస్తే ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తవుతుందని పేర్కొన్నారు. గ్రేడ్ – ఏ రకానికి రూ. 2,389, కామన్ రకానికి రూ. 2,369 ధర ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు. సన్న రకం ధాన్యం క్వింటాలుకు అదనంగా బోనస్ రూ.500 ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆర్డీఓ లు, తహశీల్దార్లు తప్పనిసరిగా తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయా లని ఇంచార్జి కలెక్టర్ సూచించారు.



అధికారి చంద్రప్రకాష్, తహశీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏఓ మీర్జా సందర్శనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలశాఖ ఫసాహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావం పై అవగాహన కల్పించాలి ఎస్ఐ సాగర్

మంథని, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాన్ని



ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని మంథని ఎస్ఐ డి.సాగర్ అన్నారు. మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కో కరికులర్ యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ అవేర్నెస్ ర్యాలీని శనివారం నిర్వహించారు. పాఠశాల నుంచి మంథని చౌరస్తా వరకు ఈ ర్యాలీని నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఐ సాగర్ ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. చిన్నపి ల్లలకు ఇలాంటి ఆలోచన రావడము చాలా అభినందనీయమ న్నారు. మత్తు పదార్థాలు కరోనా మహమ్మారి కంటే ప్రమాదకరమైనదని దీనిని నిర్మూలించకపోతే వ్యక్తిగతంగా, సమాజానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. దీనిని నిర్మూలించడంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత చెడు దారి పడుతుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలించకపోతే సమాజము పూర్తిగా అసాంఘిక కార్యకలపాలకు నిలయమై చెడిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు రాజన్న ప్రసాదం అందజేసిన ఈఓ రమాదేవి

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి )

జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గా అదనపు భాద్యతలు స్వీకరించిన గరీమా అగ్రవాల్ ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి ప్రసాదం అందజేసారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల





సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ ను ఈఓ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సత్కరించారు.ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల పురోగతిని ఈఓ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ కు వివరించారు.

## ఎడతెరపు లేకుండా వర్షాలు

నష్టపోతున్న రైతులు.

ముస్తాబాద్: అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి )

ముస్తాబాద్ మండల కేంద్రంలోశనివారం రోజున బీఆర్ఎస్ పార్టీ.మండల పట్టణ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు, ఎద్దండి నరసింహారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు వడ్లను పండించి కొనుగోలు సెంటర్లకు తీసుకు వచ్చిన తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడం ద్వారా వరి ధాన్యము తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు కాబట్టి ప్రభుత్వము వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. మరియు వారికి కొనుగోలు సెంటర్లలో పరదాలు (తార్పాల్) అందించాలని కోరుతున్నాం. గతంలో హామీలు ఇచ్చిన విధంగా వడ్లకు బోనస్ ఇచ్చి గత ఎన్నికలలో



ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం.ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో ఆప్షన్ సర్వర్ పాషా సీనియర్ నాయకులు దబ్బెడ రాజు పాల్గొన్నారు.

## ఉచిత పెరటి కోళ్ల పంపిణీ మరియు సమగ్ర వ్యవసాయ పద్ధతలపై శిక్షణా కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి )

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల యొక్క దత్తత గ్రామమైన రాళ్లపేట రైతులకు శనివారం రోజున వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ కె.బి. సునీతా దేవీ మరియు సహయ ఆచార్యులు డా. మధుకర్ రావు, డా. సాయి కుమార్, డా. సతీష్, డా. వెంకట్రామ్ మరియు శ్రీ. యశస్విని రైతులకు



పెరటి కోళ్ల పెంపకం పై అవగాహన కల్పించి ఉచితంగా 5 వారాల వయస్సున రాజశ్రీ కోడి పిల్లలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అసోసియట్ డీన్ కె బి సునీతా దేవి మాట్లాడుతూ రైతులు కేవలం వ్యవసాయం మీదనే కాకుండా వ్యవసాయ ఆధారిత అనుబంధ చిన్న చిన్న పరిశ్రమలు అంటే కోళ్ల పెంపకం, పాడి, పట్టు పురుగులు, పుట్ట గొడుగుల పెంపకం వంటివి చేపట్టి సమగ్ర వ్యవసాయ పద్ధతులు చేసుకోవడం ద్వారా లాభాలు పొందవచ్చని తెలిపారు. అనంతరం సహయ ఆచార్యులు డా. మధుకర్ రావు, డా. సాయి కుమార్, డా. సతీష్, డా. మాధవి, డా. వెంకట్రామ్ మరియు శ్రీ. యశస్విని రైతులకు ప్రత్యక్షంగా వర్మీ కంపోస్టు, భూసార పరీక్షలు, కందిలో విత్తన ఉత్పత్తి, పుట్టగొడుగుల పెంపకం, ఉద్యాన పంటల నర్సరీల పెంపకం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాళ్లపేట రైతులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల వారు రాళ్లపేట గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తున్నందుకు తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, రాళ్లపేట గ్రామ మాజీ సర్పంచ్ పరుశ రాములు, రైతులు నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ – 25 (ప్రజా జ్యోతి )

సిరిసిల్ల మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బేస్ మ్యాప్స్, ల్యాండ్ యూజ్ మ్యాప్స్, మాస్టర్ ప్లాన్లు, అర్బన్ జియో–పోర్టల్ సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఇప్పటికే సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే పూర్తిచేయడంతో పాటు, సోషియో ఎకమిక్ సర్వే నిర్వహించి నట్లు వెల్లడించారు. వివిధ జిల్లా శాఖ రోడ్లు, విద్యుత్ వంటి మౌళిక సదుపాయాలు మెరుగుపడతాయని వివరించారు.వారం రోజుల్లోగా వివిధశాఖల జిల్లా అధికారులు సంబంధిత డేటా, ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనుల వివరాలు అందజేయాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ అమలులో సంబంధిత





అమృత్ 2.0 పథకం కింద సిరిసిల్ల మున్సిపా లిటీలో మాస్టర్ ప్లాన్ అమలుకు మొదటి కన్సల్టేటివ్ వర్క్ షాప్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ,జీఐఎస్ సాంకేతికత ఆధారంగా అధికారులు సంబంధిత వివరాలు మొత్తం అందజేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఆయా శాఖల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పనులకు చేసిన
ప్రణాళికల వివరాలు అందించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అమలుతో మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, త్రాగునీరు, డ్రైనేజీలు, అధికారులం దరూ భాగస్వామ్యం అవ్వాలని పేర్కొన్నారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జీ ఐ ఎస్ హబ్ డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్వినీ యాదవ్, డీ టీ సీ పీ వో వరంగల్ ఏడీ జ్యోతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీటీసీపీవో అన్సారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పిల్లలకు పఠన సామర్థ్యం ఉండాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు వంద శాతం పఠన సామర్థ్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అక్టోబర్ 27 సోమవారం నుంచి ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మండల విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి, కార్యక్రమ అమలుపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని అక్టోబర్ 27 సోమవారం నుంచి ప్రారంభిస్తున్నామని, పాఠశాల సమయాల్లో మాత్రమే ఈ కార్యక్రమం అమలు చేసేలా డిజైన్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు గంట సమయం ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థుల రీడింగ్ స్కిల్స్ పెంచేందుకు ఉపాధ్యాయులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట సేపు ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆంగ్ల భాష ఫోనెటిక్స్ బేసిక్ గా ఈ కార్యక్రమం డిజైన్ చేశామని అన్నారు. ప్రతి ఆంగ్ల అక్షరం ఎటువంటి సౌండ్ చేస్తుంది అనేది విద్యార్థులకు తెలిసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని అన్నారు. చిన్న, చిన్న పదాలతో ఫోనోటిక్ సౌండ్ నేర్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి అక్షరం ఏం సౌండ్ చేస్తుంది అనే అంశం పిల్లలకు స్పష్టంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. సులువైన పదాలతో ప్రారంభించి సరళంగా ఆంగ్లం చదివే సామర్థ్యం వచ్చేలా మెటీరియల్ తయారు చేశామని కలెక్టర్ తెలిపారు.ప్రతిరోజు టీచర్ ఆక్టివిటీ, స్టూడెంట్ ఆక్టివిటీ, ఒక స్టోరీ చెబుతూ పిల్లలను ఇంట్రాక్ట్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని అన్నారు. మెటీరియల్ లో ప్రతిరోజు మనం పిల్లలకు నేర్పే పదాలను ఉపయోగిస్తూ వివిధ స్టోరీలను అందించామని, పదాలు నేర్పిన తర్వాత మెల్లగా పిల్లలతో ఆ స్టోరీలు చదివించాలని అన్నారు.పిల్లలకు పదాలు చదవడం నేర్పే సమయంలో ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలని అన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని నెల రోజుల పాటు సరిగ్గా అమలు చేస్తే ప్రతి ఒక విద్యార్థికి చదివే సామర్థ్యం వస్తుందని అన్నారు.ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో పిల్లలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని, తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థులకు రెగ్యులర్ గా నేర్చుకున్నది రివిజన్ అయ్యేలా చూడాలని




అన్నారు.పిల్లలకు ఫోనోటిక్ సౌండ్ తప్పనిసరిగా తెలిసేలా చదివించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో బెస్ట్ టీచర్స్ ఉన్నారని,కొంచెం దృష్టి సారిస్తే అద్భుతమైన ఫలితాలను సాధిస్తామని అన్నారు.ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో అక్షరాలు, పదాలు, వ్యాఖ్యాలు యాప్ లో అప్ డేట్ చేయాలని,ఉపాధ్యాయులు వాస్తవ పరిస్థిత ులను అప్ డేట్ చేయాలని,తప్పుడు రిపోర్టులను పెట్టవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్.రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్,ఆర్ఎంఓ ప్రభాకర్ రెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.a

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప విషయం

## అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం దేవుడిచ్చిన వరం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అయ్యప్ప స్వాములకు మూలగుండ్ల చేత ఘనంగా అన్నదానం నిర్వహించారు.శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 4 డివిజన్ అయిన





యుపిహెచ్ కాలనీలో ఉన్న స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్గస్తులైన మూలగుండ్ల రమేష్ జ్ఞాపకార్థం ఈ అన్నదానంని సతీమణి లక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చేయటం గొప్ప విషయమని అన్నారు. కార్తీక మాసంలో వందలాదిమంది అయ్యప్ప స్వాములకు అన్నదానం నాదొర అందించడం శ్రీ వెంకటేశ్వర స్వామి ఇచ్చిన వరం గా భావిస్తానని అన్నారు. ఆమె వెంట బి రెడ్డి రమేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో రహదారులు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి..

## సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి..

తల్లాడ, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడలో మండల కేంద్రంలో రహదారులు డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి



శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తల్లాడ మండల కేంద్రం నుండి అటు భద్రాచలం మణుగూరు చత్తీస్గఢ్ ఒరిస్సా ఇటు సత్తుపల్లి రాజమండ్రి విశాఖపట్నం ప్రాంతాలకు వెళ్ళు వాహనాలకు ప్రధాన కూడలిగా ఉన్న తల్లాడ లో రోడ్ల పరిస్థితి అతి దారుణంగా ఉందని రోడ్లపై ఉన్న గుంటలు పక్కనే ఉన్న డ్రైనేజీ సమస్య మరియు తల్లాడ కు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ట్రాఫిక్ కానిస్టేబుల్స్ ఏర్పాటు చేయాలని అంతే కాకుండా రోడ్లపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, మన్నేపల్లి రామారావు, పులి వెంకట నరసయ్య, చల్ల నాగేశ్వరావు, మన్నేపల్లి అర్జున్ రావు, కర్లకంఠ శ్రీను, నారికొండ రవి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

## పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి బీసీల మీద ప్రేమను నిరూపించుకోవాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42



శాతం రిజర్వేషన్ కల్పిస్తాం బీసీలకు న్యాయం చేస్తాం బిసి సబ్ ప్లాన్ పెడతామని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను విస్మరిస్తుంది బీసీలకు రాష్ట్రస్థాయిలో నామినేట్ పోస్టులలో 50% మేమెంతో మా వాటా అంత ఇవ్వాలని అలాగే డీసీసీ అధ్యక్ష పదవులు కూడా తెలంగాణ వ్యాప్తంగా 50 శాతం ఇవ్వాలని ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నాం పేరుకు బీసీలకు న్యాయం చేస్తాం రిజర్వేషన్లు ఇస్తామని మాయమాటలు చెబుతూ రాష్ట్రస్థాయిలో నామినేట్ పోస్టులు అన్నీ కూడా ముఖ్యమంత్రి కులానికే ఇస్తున్నారు. ఎక్కడ చూసినా బీసీలకు న్యాయం జరగటం లేదు. ముందుగా మీ పార్టీ పదవులలో మా వాటా మాకు ఇవ్వండి నామినేటెడ్ పోస్టులలో కూడా మాకు బీసీలకు 50 శాతం ఇవ్వాలని అప్పుడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి నీ నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది ఎందుకంటే 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి అధికారానికి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ముఖ్యమంత్రి కులం నుంచి ఒక వ్యక్తి కోర్టులో కేసు వేస్తే రిజర్వేషన్ ఆగిపోయినయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అతని పిలిచి మాట్లాడితే ఆ రిజర్వేషన్ ఓకే అయ్యేది కదా అంటే అన్ని పార్టీలు మద్దతు తెలియజేస్తున్నాయి కానీ ఎవరు ఆపుతున్నట్టు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వము అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి అలాగే పార్లమెంటులో రాహుల్ గాంధీ లోకసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున కార్గే బీసీ రిజర్వేషన్ మీద పార్లమెంట్లో కొట్లాడాల బయట ధర్నాలు ఎందుకు అలాగే బిజెపి ప్రభుత్వం బీసీ బందుకు మద్దతు తెలియజేసింది మరి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నది పార్లమెంటులో బిల్లు పెట్టి నైన్త్ షెడ్యూల్లో చేర్చి చట్టసభలలో మరియు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇచ్చి బిజెపి పార్టీ మద్దతు ఇచ్చి ఎవరు వద్దనేదెవరు అన్ని పార్టీలకు నిజంగా బీసీలపైన ప్రేమ ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి దానికి బిజెపి పార్టీకేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కల్పించే బాధ్యత తీసుకోవాలి.అప్పుడు మీ మీ పార్టీలని నమ్ముతాం లేకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదు బీసీలతో ఆడుకున్న ఏ పార్టీలో మనుగడలో లేవు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు యామ రవికుమార్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు యువజన సంఘం అధ్యక్షుడు పోత గాని రమణ కుమార్ జిల్లా కోశాధికారి రాపోలు రాంబాబు యువజన సంఘం జిల్లా కార్యదర్శి కాసాను బ్రహ్మంవిద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ల గిశెట్టి మహేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి ..

తల్లాడ, అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి న్యూస్):

అకాల వర్షాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ మండలం రెవెన్యూ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు వల్ల వరి పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయి రైతు ఆరుగాలం శ్రమించి పంట చేతికి



వచ్చే సమయానికి అకాల వర్షాలు వల్ల తీవ్ర నిరాశతో నిస్రులతో ఉన్న రైతును నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని, అంతేకాకుండా భూభారతి వల్ల చిన్న సన్నకారు రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటదని చెప్పుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు మండల కార్యాలయాల్లో భూభారతి అమలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం గానీ ప్రభుత్వ అధికారులు కానీ ముందుకు వచ్చే పరిస్థితి కనపడటం లేదు. దీనివల్ల చిన్నారి రైతులు చాలా నష్టపోతున్నారని ఈ భూభారతి సైట్ను వెంటనే మార్పులు చేర్పులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మిర్చి రైతులకు కూడా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఇంకా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అనంతరం తహసిల్దార్ కరుణాకర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మండల నాయకులు నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య చల్ల నాగేశ్వరావు కళ్యాణ కృష్ణయ్య షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్ పులి వెంకట నరసయ్య పాల్గొన్నారు.

# నేడు సత్తుపల్లి లో "మెగా జాబ్ మేళా"...

## - ఏర్పాట్లు పరిశీలించిన డైరెక్టర్, ఎమ్మెల్యే, ఏరియా జీఎం

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 25 – ప్రజాజ్యోతి:

సత్తుపల్లిలో రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ లో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో, సత్తుపల్లి సింగరేణి సహకారం తో శనివారం ఉదయం 9:00 గంటల నుండి ప్రారంభం అయ్యే" మెగా జాబ్ మేళా " ఏర్పాట్లు ను సింగరేణి డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) కే వెంకటేశ్వర్లు, డాక్టర్ మట్టా దయానంద్లు స్వయంగా పరిశీలించి, పలు సూచనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని,



అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోలు, వాటి జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజుతో పాటు ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ.నరసింహారావు, జివిఆర్ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్.వి.ఆర్ ప్రహ్లాద్ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేయూ అథ్లెటిక్స్ లో ప్రియదర్శిని విద్యార్థికి మొదటి స్థానం

కొత్తగూడెం,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):

కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ) పోటీలో 10 కిలోమీటర్లు విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. త్వరలో జరగబోయే ఆలిండియా



యూనివర్సిటీ పోటీలకు విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా అఖిల్ను కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు తమ కళాశాల నుండి మాలోత్ అఖిల్ ఎంపికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పీడీ కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కొత్తగూడెం, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):

తుఫాను వలన పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన మొక్కజొన్నలను,పత్తి ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, అఖిలభారత రైతుకులీ సంఘం ఎస్కే ఉమర్ డిమాండ్ చేశారు.తుఫాను వల్ల తడిసిన మొక్కజొన్నలను, పత్తిని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం ఐఎఫ్టియు కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరు గాలం కష్టపడి చేతికొచ్చిన పంటను మిల్లులతో పట్టించి రోడ్డుపైన పోసిన




మొక్కజొన్నలు అకాలంగా కురిసిన తుఫాను వల్ల తడిసి ముద్దయి మొలకెత్తయని అన్నారు. దీపావళి పండుగ తర్వాత తీద్దామనుకున్న పత్తి తడిసి నేలపాలు అయిందని మరోపక్క ఆరబెట్టిన పత్తులు కూడా తడిసిపోయాయని దీనితో రైతులు గుండె పగిలి తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు పాలకుల నిర్లక్ష్యం మరొకవైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించాలని అధికారులతో సర్వేలు నిర్వహించాలని,తడిసిన మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని, మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏఐకేఎంఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, బద్దం వెంకన్న, సత్యం, ఎర్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి...

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 25 – ప్రజాజ్యోతి:

ఏరియా లోని సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ అన్నారు. శనివారం రోజున కొత్తగూడెం ఏరియాలోని ఎస్.అండ్.పి.సి,నందు ఐఎన్టిటీయుసి పిట్ కార్యదర్శి ఈ. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సెక్యూరిటీ ఆఫీసర్ వి.అభిలాష్ ను ఎస్ అండ్.పి.సి, ఆఫీస్లో కలసి కొత్తగూడెం ఏరియాలో ఉన్నా సెక్యూరిటీకి సంబంధించిన సమస్యలపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. వారు స్పందిస్తూ త్వరలో పరిష్కారం అయ్యేవిదంగా చూస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ



బుటిక రాజేశ్వరరావు, యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ జయరాజ్.హనుక్ రాజ్, జనార్ధన, యం.సీతారాం, రమేష్, బాలాజీ, త్రిపాటి, సురేష్, సుధాకర్ రెడ్డి, జక్కుల సత్యనారాయణ, సంజయ్, సెక్యూరిటీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత

## అబ్దుల్ కలాం కళాశాలలో ఫ్రెషర్స్ డే

కొత్తగూడెం,అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):

ప్రతి ఒక్క విద్యార్థి ప్రణాళికతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. వేపలగడ్డ అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు కళాశాల చైర్మన్ దోసపాటి వెంకటేశ్వర రావు, సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని సాఫ్ట్వేర్ కొత్త కొత్త టెక్నాలజీలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. ఇంజనీరింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకుంటే ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని అన్నారు. నూతన విద్యార్థులకు రెండో సంవత్సరం విద్యార్థులకు మార్గ నిర్దేశం చేయాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైంటిస్టులు ఫార్మర్ల పాత్ర ఎంతగానో ఉందని కావున విద్యార్థులు ఆ వైపు దృష్టి సారించాలని అన్నారు. సివిల్స్ లో రాణించాలనుకునే విద్యార్థులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అదే విధంగా ప్రత్యేకంగా తరగతులు చెప్పేందుకు సైతం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని కలెకర్ హామీ ఇచ్చారు.విద్యార్థులకు గ్రూప్ వన్ ఆఫీసర్ భానోత్ పృథ్వి




మాట్లాడుతూ బీటెక్ విద్యను అభ్యసించేవారు ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష సాధనకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని అన్నారు. ఎన్పిటిఈఎల్, స్వయం కోర్స్ ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతయాన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ దయాకర్. రమేష్, శ్రీకాంత్, సైదయ్య ,బాబురావు లక్పతి, హెచ్ఓడి లు మునీర్, రవికిరణ్, కృష్ణమోహన్, వినోద్, వెంకటేశ్వర రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలి

ఇల్లందు, అక్టోబర్ 25, ప్రజాజ్యోతి:

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఇల్లందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ



నిర్వహించారు. సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21 నుండి వారం రోజులపాటు పోలీస్ అమరవీరుల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐలు సూర్య, హసీనా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు దుర్ఘటనలో వీడిన మిస్టరీ

మొదటిపేజీ తరువాయి..

ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2గంటలకు తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉ



లిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నాం అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో బైకర్ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. బైక్‌ను బస్సు ఢీకొనడం.. కొంత దూరం అలాగే లాక్కెళ్లడంతో.. బైక్‌లో మంటలు.. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ బస్సు ప్రమాద ఘటనలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఇప్పటికే ప్రమాదానికి గురైన బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను అరెస్ట్ చేశారు.. ఫేక్ సర్టిఫికెట్లతో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్టు గుర్తించారు.. మరోవైపు.. ఇప్పుడు బైకర్ శివశంకర్ వీడియో వైరల్ అవుతోంది.. ఈ ప్రమాదానికి ముందు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లోకి బైక్‌పై శివశంకర్ వెళ్లిన వీడియో వైరల్‌గా మారింది.. పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు శివశంకర్.. అతడితోపాటు మరో యువకుడు బైక్ వెనకాల ఉన్నాడు.. అయితే, తిరిగి పెట్రోల్ బంక్ నుంచి వెళ్లిపోతున్న సమయంలో మాత్రం శివశంకర్ ఒకడే బైక్‌పై ఉన్నాడు. అంతేకాదు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా దృశ్యాలను చూస్తే అర్థమవుతోంది.. పెట్రోల్ బంక్ నుంచి బైక్‌పై వెళ్తోన్న సమయంలో.. బైక్‌పై ఉన్న శివశంకర్ తూలినట్టు.. ఆ బైక్ కూడా స్కిడ్ అయినట్టు కనిపిస్తోంది.. ఆ తర్వాత బైక్ హైవే మీదకు రావడం.. ఆ తర్వాత ప్రమాదానికి కారణమైనట్టుగా భావిస్తున్నారు.. ఈ ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవదహనం కాగా.. శివశంకర్ కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే..

## ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టీకల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ స్జబెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి.

## కోనాపురం గ్రామంలో సైబర్ క్రైమ్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి, వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, కార్యదర్శి ప్రమీల, సీసీ బాబు, హెచ్ఎం రవీందర్

చెన్నారావుపేట
అక్టోబర్ 25( ప్రజా జ్యోతి)
చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో శనివారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్ అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలని, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరలపై అవగాహన పొంది అప్రమత్తంగా ఉండాలని కోరారు.
కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ: గ్రామాలలో యువకులతో పాటు సెల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు పలు సందర్భాల్లో వాళ్లకు తెలియకుండానే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత విషయాలు పంపిస్తున్నారని, వాట్సాప్ లో వచ్చే లింకులను నొక్కడం ద్వారా ఫోన్ హ్యాక్ కావడం కొన్ని సందర్భాల్లో డబ్బులు సైతం ప్రజలు పోగొట్టుకుంటున్నారని, ఇటీవల కాలంలో గ్రామంలో ఆన్లైన్లో షాపింగ్




పేరుతో ఒకరు డబ్బులు సైతం పోగొట్టుకున్న విషయాన్ని గుర్తు చేసి సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు.
హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: సెల్ ఫోన్ లో బెట్టింగ్ యాప్లు, వీడియో గేమ్లు, ఇతర మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి విద్యార్థులను యువకులను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారనీ కావున తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉంచి చదువుపై దృష్టి సాధించేలా సహకరించాలని కోరారు. చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ:ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ ల పేరుతో అమాయకమైన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలు కాచేస్తున్నారని, కావున ప్రజలు గమనించి ఇలాంటి సందర్భాల్లో మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉ చితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రికర్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్డి /ఆర్డి ఆకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సి.ఎ.లు హైమ, రమేష్, సుజాత, సంఘాల అధ్యక్షులు పుష్ప, సుజాత, శాంత కుమారి, వ్యవసాయ అధికారి శశి కుమార్, మినీ బ్యాంక్ నిర్వాహకురాలు మమత, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, మధు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటం విరమణ పార్టీ నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టు నేత ఆశన్న తెలిపారు. కేంద్ర బలగాల దాడుల నేపథ్యంలో సాయుధ పోరాట విరమణ జరపాలని మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బీఆర్ దాదా నాయకత్వంలోనే కింది స్థాయి నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాతనే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు. తాము ఏకపక్షంగా లొంగిపోయి తుపాకులు అప్పజెప్పామని వస్తున్న వార్తల్లో ఏమాత్రం వాస్తవం లేదని ఆశన్న అన్నారు. దేశవ్యాప్తంగా సాయుధ పోరాటాన్ని విరమించాలని నిర్ణయించినప్పటికీ... సమాచారలోపం కారణంగానే కొంతమంది సీసీ, జడ్సీ సభ్యులు ఈ నిర్ణయాన్ని తప్పుగా భావిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఆశన్న, మరో 200 మందికి పైగా మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల వేణుగోపాల్ లొంగిపాయారు. ఇద్దరినీ తప్పపడుతూ విప్లవ ద్రోహులుగా పేర్కొంటూ అభయ్ పేరుతో ఇటీవల ఓ లేఖ విడుదలైంది. ఈ లేఖలోని పలు అంశాలను ఖండిస్తూ ఆశన్న వీడియో విడుదల చేశారు.

## హ్యామ్ టెండర్లలో 8వేల కోట్ల కుంభకోణం

మొదటిపేజీ తరువాయి..

పాత్ర ఉందని మంత్రి కూతురే ఆరోపించారన్నారు. ముఖ్యమంత్రి, సీఎం పేషీ మీద వచ్చిన ఆరోపణలు ప్రజలకు తెలుసునని చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, డాక్టర్ కే. సంజయ్, పార్టీ నేతలు ఆయాచితం శ్రీధర్, కే. కిషోర్ గౌడ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మద్యం సీసాల హోలోగ్రాం కుంభకోణంలో సీఎం, మంత్రి మధ్య తలెత్తిన వివాదంలో అధికారిని బలి చేశారని మండిపడ్డారు. అవినీతి, ముడుపుల మీద మంత్రులు రోజూ కొట్లాడుకుంటున్నారని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యమంటే కుంభకోణాల నిలయం, అవినీతి మయంగా మారిందన్నారు. తెలంగాణలో రోడ్లకు మహర్దశ అని మంత్రులు




అంటున్నారని, రూ.27 వేల కోట్లతో రోడ్లు వేయబోతున్నామని మంత్రులు చెప్పారని, ఇందులో వేల కోట్ల కుంభకోణం ఉందని ఆరోపించారు. హ్యామ్ కాదు.. అది ఒక పెద్ద స్కామ్ అని, రోడ్డు బాగుచేసే ముసుగులో దోపిడీకి రంగం సిద్ధమైందన్నారు. 'హైబ్రిడ్ అన్యుటీ మోడ్ (హ్యామ్ ) టెండర్లలో రూ.8 వేల కోట్ల కుంభకోణం జరిగింది. హ్యామ్‌లో కిలోమీటర్‌కు 85 శాతం అంచనా వ్యయం పెంచారు. రూ.9 వేల కోట్లతో పూర్తయ్యే రోడ్లకు రూ.17 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఇందులో రూ.8 వేల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వం లూటీ చేస్తున్నది. సీఆర్ఎఫ్ కింద కిలోమీటర్‌కు రూ.కోటి 75 లక్షలు ఖర్చు అవుతుంది. హ్యామ్ కింద ఇచ్చిన టెండర్లలో కిలోమీటర్‌కు రూ.3కోట్ల 30 లక్షల వ్యయం అవుతుంది. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన రోడ్ల పనుల టెండర్ల జీవో, హ్యామ్ జీవో కేవలం పది రోజుల తేడాలో వచ్చాయి. సీఆర్ఎఫ్ కింద ఇచ్చిన జీవోలో కిలో మీటర్‌కు ఓ రేటు, హామ్ జీవోలో మరో రేటు ఎలా ఉంటుంది. హ్యామ్ రోడ్ల టెండర్లు దక్కించుకున్న వారికి 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈ రూ.17 వేల కోట్ల మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎవరి జేబుల్లోకి వెళ్తాయో అందరికీ తెలుసు. హ్యామ్ కింద కిలోమీటర్ రోడ్డుకు మెయింటెనెన్సుకు మరో రూ.2.5 కోట్లు కేటాయిస్తున్నారు. అంటే కిలోమీటర్ రోడ్డుకు హామ్ కింద రూ.6 కోట్లు ఖర్చవుతుంది. హ్యామ్‌లో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం ప్రైవేటు సంస్థలు భరిస్తాయని అంటున్నారు. ప్రైవేటు సంస్థలు బ్యాంకుల నుంచి తెచ్చే అప్పులకు ప్రభుత్వమే వడ్డీ కట్టాల్సి ఉ ంటుంది. మొత్తం మీద హ్యామ్ మోడల్ ప్రజల మీద పెను భారం మోపేదిగా ఉ ంది. ఈ టెండర్లను తక్షణమే రద్దు చేయాలి. హ్యామ్ రోడ్లలో పాలుపంచుకుంటున్న ఇంజినీర్లు, అధికారులు, బడా కాంట్రాక్టర్లు ప్రభుత్వ దోపిడీలో భాగస్వామ్యం కావద్దని మనవి. ఇందులో పెద్ద అవినీతి జరుగుతున్నందున కేంద్ర దర్యాప్తు సంస్థలు తక్షణమే జోక్యం చేసుకోవాలి. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రం నుంచి ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉ న్నా హ్యామ్ టెండర్లపై సీబీఐ దర్యాప్తు చేయించాలి. దోచుకునే విషయంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్ అయ్యింది. ఢిల్లీకి మాటి మాటికీ సీఎం వెళ్లేది తన అవినీతి నుంచి కాపాడుకునేందుకే. పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వరు కానీ హ్యామ్ కింద మొబిలైజేషన్ అడ్వాన్సులు ఎలా చేస్తారు?. హ్యామ్ రోడ్ల నిబంధనలు చిన్న కాంట్రాక్టర్లకు హాని చేసే విధంగా ఉన్నాయ్. రూ.8 వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేసే విధంగా ఉన్న హామ్ రోడ్ల టెండర్లపై ప్రతి వేదిక మీద మా గొంతు ఎత్తుతాం' అని చెప్పారు.

## చాదర్‌ఘాట్‌లో స్నాచింగ్

మొదటిపేజీ తరువాయి..

ఓ దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనలో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగ కత్తితో దాడికి యత్నించగా.. డీసీపీ స్వయంగా కాల్పులు జరిపారు. సెల్‌ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకోవడానికి డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ సమయంలో ఆ దొంగ డీసీపీ చైతన్యపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ తోపులాటలో డీసీపీ గన్‌మ్యాన్ కిందపడటంతో, డీసీపీ చైతన్య వెంటనే గన్‌మ్యాన్ వద్ద ఉన్న ఆయుధాన్ని తీసుకొని సెల్‌ఫోన్ స్నాచర్‌పై కాల్పులు జరిపారు. డీసీపీ చైతన్య ఆ దొంగపై రెండు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు కావడంతో వెంటనే అతడిని నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనలో డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉ ంది. ఘటనలో ఇద్దరు దొంగలు గాయపడ్డారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఘటనా స్థలిని పరిశీలించిన అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. గాయపడి, పోలీసులకు చిక్కిన దొంగ ఒమర్‌పై 25 కేసులతో పాటు రౌడీషీట్ ఉందని సీపీ తెలిపారు. దొంగలను పట్టుకునే క్రమంలో డీసీపీ చైతన్య రెండు రౌండ్లు కాల్పులు జరిపారని చెప్పారు. సెల్‌ఫోన్ చోరీ చేసి పారిపోతున్న ఇద్దరు దొంగలను డీసీపీ చైతన్య, ఆయన గన్‌మ్యాన్ గమనించి పట్టుకునేందుకు ప్రయత్నించారు. దొంగలు.. గన్‌మ్యాన్‌పై కత్తితో దాడికి పాల్పడ్డారు. ఈక్రమంలో గన్ మ్యాన్, డీసీపీ చైతన్య కింద పడిపోయారు. వెంటనే తేరుకున్న డీసీపీ, గన్‌మెన్ దొంగలపై కాల్పులు జరిపారు. కాల్పుల్లో ఇద్దరు నిందితులు గాయపడ్డారు. నిందితుడు ఒమర్‌పై రెండు సార్లు పీడీ చట్టం కింద కేసులు నమోదయ్యాయి. 2016లో కామటిపురం పీఎస్‌లో నమోదైన పీడీ యాక్టు కేసులో ఏడాది జైల్లో ఉన్నాడు. 2020లో హుస్సేనీ ఆలమ్ పీఎస్‌లో పీడీ యాక్ట్ కేసులో ఏడాదిపాటు చంచల్‌గూడ జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత కూడా ఒమర్ ప్రవర్తన మారలేదు. ఆ తర్వాత కాలాపత్తర్ పీఎస్‌లో రెండు కేసులు నమోదయ్యాయని సీపీ తెలిపారు.

## 14వేల అంగన్వాడీ టీచర్ హెల్పర్ల నియామకం

మొదటిపేజీ తరువాయి..

ఇందిరా గాంధీ ప్రాణం పోశారని నొక్కిచెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అభ్యర్థులకు నియామక పత్రాలని శనివారం మంత్రి సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా గ్రేడ్ వన్ సూపర్‌వైజర్లుగా నియమితులైన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో మంత్రి సీతక్క ముచ్చటించారు. ఈరోజు 181 మంది సూపర్‌వైజర్లుగా నియామక పత్రాలు అందుకున్నారని చెప్పుకొచ్చారు. వేల మందితో పోటీపడి మీరు ఈ కొలువులు సాధించారని తెలిపారు. మీ నిరీక్షణలు ఫలించాయని అన్నారు. మీ ఉద్యోగ కలలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని ఉ ద్ఘాటించారు. ప్రజల ఆశలు, అవసరాల మేరకు మీ వృత్తి ధర్మం ఉండాలని సూచించారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ప్రతి మహిళకు గౌరవం, ప్రతి చిన్నారికి సంరక్షణ ఉండాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ సేవలను, అంగన్వాడీ కేంద్రాలను ప్రారంభించారని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాలకు తెలంగాణలోనే మొదటిసారిగా ప్రారంభించారని వివరించారు. 1970లో మహబూబ్‌గర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా అంగన్వాడీ సేవలను ప్రారంభించారని తెలిపారు. అక్కడ సక్సెస్ కావడంతో దేశవ్యాప్తంగా అంగన్వాడీ సేవలను ఇందిరా గాంధీ విస్తరించారని పేర్కొన్నారు మంత్రి సీతక్క.'అంగన్వాడీ హెల్పర్ నుంచి మహిళా శాఖ సెక్రెటరీ వరకు ఈరోజు కొలువులు ఉన్నాయంటే అదంతా ఇందిరాగాంధీ చలువే. అందుకే ప్రతి ఒక్క మహిళ ఇందిరా గాంధీకి రుణపడి ఉండాలి. మన రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలను పటిష్ట పరుస్తున్నాం. పౌష్టికాహారానికే అంగన్వాడీ కేంద్రాలను పరిమితం చేయకుండా.. ప్రాథమిక విద్యను సైతం చిన్నారులకు అందజేస్తున్నాం. అమ్మ ఆప్యాయతకు నిలయాలుగా అంగన్వాడీ కేంద్రాలు మారుతున్నాయి. అంగన్వాడీ చిన్నారులకు 57 రకాల ఆట వస్తువులు, యూనిఫామ్‌లు ఇస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. మన దేశ భవిష్యత్తు అంగన్వాడీ కేంద్రాల్లోనే ఉంది. అందుకే ప్రతి ఒక్క సూపర్‌వైజర్ తన వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా పాటించాలి' అని సూచించారు మంత్రి సీతక్క. 'ఒక్కో సూపర్‌వైజర్ కింద 25 అంగన్వాడీ కేంద్రాలు ఉంటాయి. అంగన్వాడీ కేంద్రాల్లో ఎక్కడా చిన్న లోపం లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత మీదే.

SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
Rimmanaguda, Gajwel-Siddipet-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTU Hyderabad
(Sponsored by Surabhi Educational Society)
(Regd: 3819, Estd:1990)

B.PHARMACY SPOT ADMISSION NOTIFICATION FOR A.Y 2025-26
Interested candidates can attend spot admission with original certificates and prescribed fee on or before 28/10/2025 in the college premises. Admissions will be made as per guidelines given by the Convener, TGEAPCET 2025.

Contact Nos: 8179054347, 9246918821
www.sdrcpedu.org

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967